మహబూబ్‌నగర్ వార్త
నాగర్‌కర్నూల్ / వనపర్తి / జోగులాంబ గద్వాల / నారాయణపేట



## ప్రజావాణి ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలి : కలెక్టర్

**గద్వాలటౌన్, నవంబర్ 24, ప్రభాతవార్త:** ప్రజావాణిలో స్వీకరించిన దరఖాస్తులను సత్వరమే పరిష్కరించేందుకు అధికారులు చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ బి.యం.సంతోష్ ఆదేశించారు. సోమవారం సమీకృత జిల్లా కార్యాలయ సముదాయంలోని సమావేశ మందిరంలో ప్రజావాణి కార్యక్రమం నిర్వహించడం జరిగింది. వివిధ సమస్యల పరిష్కారం కోసం జిల్లా నలుమూలల నుండి వచ్చిన ప్రజలు సమర్పించిన దరఖాస్తులను జిల్లా అదనపు కలెక్టర్లు లక్ష్మి నారాయణ, నర్సింగ రావు లతో కలిసి జిల్లా కలెక్టర్ అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రజావాణి కార్యక్రమం ద్వారా ప్రజలు అందజేసిన ఫిర్యాదులను క్షుణ్ణంగా పరిశీలించి అర్హతల మేరకు వెంటనే పరిష్కరించే దిశగా అధికారులు కృషి చేయాలని ఆదేశించారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన మొత్తం 141 అర్జీల్లో, 106 అర్జీలు రెండు పడకల ఇండ్లకు సంబంధించగా, మిగతా 35 అర్జీలు రెవెన్యూ మరియు ఇతర విభాగాలకు సంబంధించి స్వీకరించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.



ప్రజావాణిలో ఫిర్యాదులను స్వీకరిస్తున్న కలెక్టర్ సంతోష్



2కె రన్‌లో పాల్గొన్న ఎంపి డికె అరుణ, కలెక్టర్ సిక్తా పట్నాయక్ తదితరులు

### చిరస్మరణీయ నాయకుడు

## సర్దార్ వల్లభాయ్ పటేల్

**మనలో సమైక్యతా స్ఫూర్తిని నింపిన మహానుభావుడు : ఎంపీ డీకే అరుణ**

నారాయణ పేట, నవంబరు 24 ప్రభాతవార్త : సర్దార్ పటేల్ 150వ జయంతి పురస్కరించుకొని సోమవారం నారాయణపేట జిల్లా కేంద్రంలోని భారంబావి సమీపంలో నిర్వహించిన 2కె రన్ కార్యక్రమానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరై జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీ అరుణ మాట్లాడుతూ సర్దార్ వల్లభాయ్ పటేల్ దేశ చరిత్రలో చిరస్మరణీయ నాయకుడు అని పేర్కొన్నారు. 1875 అక్టోబర్ 31న గుజరాత్‌లోని నదియార్‌లో జన్మించిన పటేల్, భారత స్వాతంత్ర్య సమరంలో కీలకపాత్ర పోషించడంతో పాటు సమాజానికి అపార సేవలందించారని తెలిపారు. 1925లో ఇంగ్లాండ్‌లో బారిష్టర్ పట్టా పొంది స్వదేశానికి వచ్చాక పౌరహక్కులు, రైతుల హక్కుల కోసం పోరాడిన గొప్ప నేత అని అన్నారు. స్వతంత్ర భారత్‌కు తొలి ఉప ప్రధానిగా, హోం మంత్రిగా బాధ్యతలు నిర్వర్తించిన పటేల్, 530కుపైగా సంస్థానాలను భారత యూనియన్‌లో విలీనం చేయడంలో చారిత్రాత్మక పాత్ర పోషించారని, అందుకే ఆయనను ఉక్కుమనిషి అని దేశం స్మరిస్తోందని ఎంపీ పేర్కొన్నారు. యువత ఆయన జీవితం నుంచి స్ఫూర్తి పొంది దేశ నిర్మాణంలో ముందుకు రావాలని పిలుపునిచ్చారు. యువతీ, యువకులు ఉత్సాహంగా 2కె రన్‌లో పాల్గొనడం అభినందనీయం అని ఎంపీ అన్నారు. శారీరక, మానసిక ఆరోగ్యాన్ని పెంపొందించడంలో ఇటువంటి క్రీడలు ఎంతో ఉపయోగకరమని చెప్పారు. ముఖ్యంగా గంజాయి, సైబర్ నేరాలు వంటి చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని, ఇవి ఎన్నో కుటుంబాలను దెబ్బతీస్తున్నందున యువత అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ సిక్తా పట్నాయక్, అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్, ట్రైనీ కలెక్టర్ ప్రణయ్ కుమార్, బీజేపీ జిల్లా అధ్యక్షులు సత్యయాదవ్, నాయకులు నాగూరావు నామాజీ, రతంగ్ పాండు రెడ్డి, పగుడాకుల శ్రీనివాస్, కొండయ్య, ఉమ్మడి జిల్లా యువజన అధికారి కోటానాయక్, కోఆర్డినేటర్ తిరుపతి రెడ్డి, విద్యాశాఖాధికారి గోవిందరాజులు తదితరులు పాల్గొన్నారు.

### ఒక్క ఎకరాకు నీళ్లు ఇవ్వని నీవు..

## నీళ్ల నిరంజన్ రెడ్డివా..!

- నిరంజన్‌రెడ్డి అవినీతిని చిన్నపిల్లాడిని అడిగినా చెబుతాడు...
- కృష్ణానదిని కబ్జా చేసి ఫామ్ హౌస్ కట్టుకుంటే ప్రభుత్వం ఎందుకు చర్యలు తీసుకోవడం లేదు..?
- నిరంజన్‌రెడ్డి అరాచకాలను కేసీఆర్‌కు హరీష్ రావు తెలియనివ్వటం లేదా..?
- నాపై పిచ్చిపిచ్చి ఆరోపణలు చేస్తే నిరంజన్ రెడ్డి నీ పుచ్చ లేసి పోతుంది
- తండ్రి వయసు వాడివాని వదిలేస్తున్న జిల్లాలో నిరంజన్ రెడ్డి వల్ల
- బిఆర్ఎస్ పార్టీ ఎప్పటికీ కోలుకోలేదు
- వ్యవసాయ శాఖ మంత్రిగా అవకాశం ఇస్తే ప్రజల రక్తం తాగుతావా...!



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న కవిత

**వనపర్తి, నవంబరు 24 ప్రభాతవార్త:** మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి అవినీతిని చిన్న పిల్లాడిని అడిగిన చెబుతాడని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత పేర్కొన్నారు. జాగృతి జనం బాట కార్యక్రమంలో భాగంగా ఆది, సోమవారం నాడు ఆమె వనపర్తి జిల్లా కేంద్రంలో పర్యటించారు. ఈ మేరకు ఓ ప్రైవేటు ఫంక్షన్ హాలులో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ వనపర్తిలో నిరంజన్ రెడ్డి ఘోరాతి, ఘోరంగా అరాచకాలకు పాల్పడ్డారని చిన్న పిల్లాడిని అడిగిన ఆయన దారుణాలను చెబుతున్నారని ఇలాంటి వారి వల్ల జిల్లాలో బీఆర్ఎస్ బతికి బట్ట కట్టడం కష్టం అని అన్నారు. బీసీ యువకులపై కేసులు పెట్టించి వారిని రక్తాలు వచ్చేట్టు కొట్టించాడని ఒక్క ఎకరాకు కూడా నీళ్లు ఇవ్వకుండా నీళ్ల నిరంజన్ రెడ్డిఅని పేరు పెట్టుకున్నాడని ఆమె ప్రశ్నించారు. కృష్ణానది కబ్జా చేసి ఫామ్ హౌజ్ కట్టుకుంటే ప్రభుత్వం ఎందుకు చర్యలు తీసుకోవటం లేదని ఆమె అన్నారు. మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి హరీష్ రావు మనిషి అని సీఎం రేవంత్ రెడ్డి చర్యలు తీసుకోవటం లేదా అన్నారు. నిరంజన్ రెడ్డి చేసిన అరాచకాలను కెసిఆర్‌కు హరీష్ రావు తెలియనివ్వడం లేదా అని అన్నారు. అందుకే మీడియా ద్వారా పెద్దసార్‌కు ఆయన ఘోరాలను తెలియజేస్తున్నానని తెలిపారు. తనపై పిచ్చి పిచ్చి ఆరోపణలు చేస్తే నిరంజన్ రెడ్డి పుచ్చ లేసి పోతుందని హెచ్చరించారు. తండ్రి వయసు వారని ఇప్పటికీ గౌరవిస్తున్నానని తెలిపారు. వనపర్తి జిల్లాలో బీఆర్ఎస్ నేత నిరంజన్ రెడ్డి కారణంగా బీఆర్ఎస్ కోలుకోని విధంగా దెబ్బతింటోందని చెప్పారు. ఆయన బీసీలపై అరాచకం సృష్టించారని. బీసీలపై కేసులు పెట్టి రక్తాలు వచ్చేలా కొట్టించారని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. నిరంజన్ రెడ్డి మూడు, మూడు ఫామ్ హౌజ్ లు కట్టుకున్నారని తన కష్టార్జితంతో కట్టుకుంటే సరే కానీ వీటిలో అసైన్డ్ భూములు ఉన్నాయని కృష్ణా నది కాల్వనే ఆ భూముల్లో ఉందని చెబుతున్నారని తెలిపారు. అంతకుముందు ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో సందర్శించి అక్కడ విద్యార్థులతో ఉపాధ్యాయులతో మాట్లాడారు. కళాశాలకు సరిపడా అధ్యాపకుల సిబ్బంది లేరని విద్యార్థులకు కూడా సరైన వసతులు లేక పాలిటెక్నిక్ కళాశాల భవనం శిథిలావస్థకు చేరుకుందని ప్రభుత్వం వెంటనే నిధులు మంజూరు చేసి కళాశాల మరమ్మతులు చేయించాలని కోరారు. దేశవ్యాప్తంగా చేనేత కార్మికులు దుర్భర జీవనం సాగిస్తున్నారని పేర్కొన్నారు. చేనేత కార్మికులను గుర్తించి వారికి ఐదు లక్షల నుంచి 10 లక్షల వరకు రుణాలు అందించి ప్రోత్సహించాలని డిమాండ్ చేశారు. పెబ్బేరు సంత భూమిని కూడా వదలకుండా కబ్జా చేయాలని చూసిన మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి భూ దాహానికి అంతు లేదా అని ఆమె విమర్శించారు. ఇలాంటి వ్యక్తులను ఏ పార్టీ కూడా సపోర్ట్ చేయకూడదని కోరారు. వనపర్తి జిల్లా ప్రజలు ఆత్మగౌరవానికి ప్రతీక అని అలాంటి జిల్లాలో చాలా సమస్యలతో ప్రజలు బాధపడుతున్నారని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. కానాయిపల్లి దగ్గర – మిగతా4లో.



పాలిటెక్నిక్ కళాశాల విద్యార్థులతో మాట్లాడుతున్న కవిత



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి

### డూప్లికేట్ కాంగ్రెస్ నాయకుల చేతిలో

## కవిత కీలు బొమ్మ...!!

- కష్టార్జితం నిబద్ధతతో పార్టీకి కట్టుబడి ఉన్నా
- అవగాహన లేకుండా కవిత ఆరోపణలు చేయడం విడ్డూరం
- దిగజారి మాట్లాడడానికి ఇంగిత జ్ఞానం, సంస్కారం ఉండాలి
- లిక్కర్ రాణిగా బ్రాండ్ అంబాసిడర్ అయినావు
- మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి

**వనపర్తి, నవంబరు 24 ప్రభాతవార్త:** డూప్లికేట్ కాంగ్రెస్ నాయకుల చేతిలో కీలుబొమ్మగా మారిన కవిత అని మాజీమంత్రి పేర్కొన్నారు. సోమవారం జిల్లా పార్టీ కార్యాలయంలో పత్రికా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన కవితపై నిప్పులు చెరిగారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన నాటి నుండి 6 గ్యారంటీలు, 420హామీలు అమలు చేయకుండా 700ల మంది రైతుల, 69 మంది విద్యార్థుల ఆత్మ హత్యలకు కారణమైందని, యూరియా దొరకక, బోనస్ లేక, రిటైర్మెంట్ బెనిఫిట్స్ లేక బాధపడుతుంటే ప్రశ్నించాల్సిన కవిత తనపై వ్యక్తిగత దూషణలు చేయడం దారుణమని అన్నారు. కవిత గురించి ఏనాడు నేను పల్లెత్తు మాట అనలేదని ఊహించుకొని మాట్లాడితే ప్రజలు గమనిస్తారని అన్నారు. కవిత ఆరోపణలు చేసి నిముషం కూడా గడవకముందే సోషల్ మీడియాలో వైరల్ చేసి డూప్లికేట్ కాంగ్రెస్ నాయకులు పైశాచిక ఆనందం పొందుతున్నారని ఆరోపించారు. 1లక్ష 20 వేల ఎకరాలకు నీళ్లు ఇచ్చినందుకు నీళ్ల నిరంజనుడు అని ప్రేమతో ప్రజలు పిలుచుకుంటున్నారని మరి లిక్కర్‌రాణి పేరు నీకు ఎవరు ఇచ్చారు అని దుయ్యబట్టారు. మీకు చేతనైతే మీ ఆత్మీయ ప్రభుత్వంతో విచారణ చేసి చర్యలు తీసుకో వాలని సవాల్ విసిరారు. 40ఏండ్ల రాజకీయ జీవితములో ఏనాడు కక్ష్య సాధింపు చర్యలకు పాల్పడ లేదు అని 32 మంది మీద కేసులు పెట్టాను అంటే మీడియా ముందు బహిరంగ – మిగతా4లో.

## మహిళాభ్యుదయమే కాంగ్రెస్ ధ్యేయం

- దేవరకద్ర ఎమ్మెల్యే జీఎంఆర్ స్పష్టం
- భూత్పూర్‌లో జిల్లా కలెక్టర్ విజయేంద్రబోయితో కలిసి ఇందిరమ్మ చీరలు పంపిణీ చేసిన ఎమ్మెల్యే

**భూత్పూర్, నవంబర్ 24, ప్రభాతవార్త :** మహిళాభ్యుదయమే సీఎం రేవంత్‌రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వ ప్రధాన ధ్యేయమని దేవరకద్ర ఎమ్మెల్యే గవినోళ్ల మధుసూధన్‌రెడ్డి(జీఎంఆర్) స్పష్టం చేశారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం మహిళలకు పలు సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి అమలు చేస్తోందన్నారు. సోమవారం భూత్పూర్ పట్టణ కేంద్రంలో జిల్లా కలెక్టర్ విజయేంద్రబోయితో కలిసి ఎమ్మెల్యే జీఎంఆర్ ఇందిరమ్మ చీరలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జీఎంఆర్ మాట్లాడుతూ మహిళా సంక్షేమమే ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. మహిళల కోసం ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం, వడ్డీలేని రుణాలు, మహిళా సంఘాలకు అమ్మ ఆదర్శ పాఠశాలల నిర్వహణ, పెట్రోల్ బంకుల నిర్వహణ, రు, ఐదొందలకే వంటగ్యాస్ సిలెండర్ల పంపిణీ, మహిళా క్యాంటీన్లు, వడ్లకొనుగోలు కేంద్రాల నిర్వహణ, మహిళల పేరిటఇందిరమ్మ ఇండ్లు, 200యూనిట్ల వరకు ఉచిత విద్యుత్తు, రైతులకు రు, రెండు లక్షల రుణమాఫీ, సన్న వడ్లపై రు.500బోనస్ రేషన్‌షాపుల ద్వారా సన్న బియ్యం వంటి బృహత్తర కార్యక్రమాలను రాష్ట్రంలో సీఎం రేవంత్‌రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తోందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన ఏడాదిలోనే మహిళా సంఘాలకు 20వేల కోట్ల రూపాయలు వడ్డీలేని రుణాలను అందించిన ఘనత సీఎం రేవంత్‌రెడ్డికే దక్కుతుందన్నారు. కాంగ్రెస్ ప్రజాపాలన రెండేళు విజయవంతంగా పూర్తి చేసుకుని సాగుతున్న నేపథ్యంలో తెలంగాణ ప్రభుత్వం తరపున ఆడబిడ్డలకు చీరపెట్టి గౌరవించాల ని భావించిన తమ ప్రజా ప్రభుత్వం రాష్ట్రంలోని కోటి మంది ఆడపడుచులకు కోటి చీరల పంపిణీకి శ్రీకారం చుట్టిందన్నారు. పద్దెనిమిదేళ్ల పూర్తి చేసుకున్న ప్రతి ఆడబిడ్డకు ఇందిరమ్మ చీర అందుతుంద న్నారు. రాష్ట్రాభ్యుదయం, సంక్షేమంతో పాటు మహిళా సంక్షేమం, అభివృద్ధి కోసం సీఎం రేవంత్‌రెడ్డి ఆహర్నిశలు శ్రమిస్తున్నారన్నారు. ప్రజాపాలనలో మహిళా సంఘాలను బలోపేతం చేయడంతో పాటు ప్రభుత్వం ఏర్పాటైన తొలిరోజు నుంచి కోటి మంది మహిళలను కోటీశ్వరు ల్ని చేయాలనే ధృడసంకల్పంతో ఉన్నారని తెలిపారు. రాష్ట్రంలో మహిళా సంఘాలలో మొత్తం 67లక్షల మంది మహిళలు సభ్యులుగా ఉన్నా రని, రాబోయే రోజుల్లో మహిళా సంఘాలలో కోటి మందిని పెంచి వారిని కోటీశ్వరులను చేయాలని సీఎం రేవంత్‌రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం నిర్ణయించుకుందని పేర్కొన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం రాష్ట్రాన్ని అప్పుల పాల్జేసిందని, గత ప్రభుత్వం చేసిన అప్పులకు నెలనెలా రు.ఆరు వేల కోట్ల వడ్డీని కాంగ్రెస్ ప్రభుత్వం చెల్లిస్తోందన్నారు. అర్హులైన వారందరికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తామని ఎమ్మెల్యే జీఎంఆర్ స్పష్టం చేశారు. ఇంతేకాకుండా రు.200కోట్ల వ్యయంతో దమగ్నాపూర్‌లో అంతర్జాతీయ స్థాయి యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్, రు.45కోట్లతో పిల్లలమర్రి వద్ద ఏటీసీ కాలేజీ, రు.35కోట్లతో దేవరకద్రలో వంద పడకల ఆసుపత్రి, రు.110 కోట్లతో కురుమూర్తి దేవస్థానం వద్ద ఎలివేటెడ్ కారిడార్‌తో కూడిన ఘాట్‌రోడ్ నిర్మాణానికి శంకుస్థాపనలు పూర్తయ్యాయని వివరించారు.



ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే జీఎంఆర్, కలెక్టర్

**ప్రభుత్వ పథకాలలో మహిళల భాగస్వామ్యం**

**జిల్లా కలెక్టర్ విజయేంద్రబోయి**

మహిళలపై భరోసా, నమ్మకంతో ప్రభుత్వం పలు సంక్షేమ పథకాలలో మహిళలను భాగస్వామ్యం చేస్తున్నదని కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ విజయేంద్రబోయి అన్నారు. బ్యాంకు లింకేజి, స్త్రీనిధి, జీవనోపాదుల కార్యక్రమాలతో పాటు ప్రభుత్వం చేపడుతున్న పలు కార్యక్రమాల్లో మహిళలను ప్రధానంగా భాగస్వామ్యం చేస్తోందని పేర్కొన్నారు. స్వయం సహాయక సంఘాల మహిళల ఆధ్వర్యంలో అమ్మ ఆదర్శ పాఠశాలలు, పెట్రోల్ బంకుల నిర్వహణ, సోలార్ ప్యానెల్‌ల ఏర్పాటు, మినీ గోదాంలు వంటి బృహత్తర కార్యక్రమాల్లో మహిళలు ప్రధాన భూమికను పోషిస్తారన్నారు. మహిళలు పొదుపు సంఘాలను సమర్థవంతంగా నిర్వహించి గ్రామం, మండలంతో పాటు జిల్లాకు మంచిపేరు తేవాలన్నారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ కిషన్‌నాయక్, ఎంపీడీఓ ఉమాదేవి, మున్సిపల్ కమిషనర్ నూరుల్‌నజీబ్‌తో పాటు పట్టణ కాంగ్రెస్‌అధ్యక్షుడు లిక్కి నవీన్‌గౌడ్, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కేసిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, మాజీ ఎంపీపీ కదిరే శేఖర్‌రెడ్డి, మండల మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు కెంద్యాల పద్మ, జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు మందడి నర్సింహ్మారెడ్డి, భూత్పూర్ మండల కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి లిక్కి విజయ్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి

### గ్రామాల అభివృద్ధే

## దేశాభివృద్ధి

**- గ్రామపంచాయతి భవనాలను ప్రారంభించిన ఎమ్మెల్యే, ఎంపీ**

**వెల్దండ, నవంబర్ 24 ప్రభాతవార్త:** గ్రామాల అభివృద్ధే దేశ అభివృద్ధి అని ఆ దిశగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్ని విధాల కృషి చేస్తున్నారని ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, ఎంపీ మల్లు రవి అన్నారు. వెల్దండ మండలంలోని బండోనిపల్లి, పలుగుతండాలలో నూతన గ్రామపంచాయతీ భవనాలను, గుండాలలో భారత రాజ్యాంగ నిర్మాత బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరించి, ఇందిరమ్మ మహిళా శక్తి చీరలను మహిళలకు – మిగతా4లో.



మహిళలకు చీరలు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే కలెక్టర్

### చీరలు వారి ఆత్మ గౌరవానికి

## ప్రతీకగా నిలుస్తుంది

**వనపర్తి శాసన సభ్యులు తూడి మేఘా రెడ్డి**

**వనపర్తి ప్రతినిధి, నవంబరు 24 ప్రభాతవార్త :** ఇందిరా మహిళా శక్తి పథకంలో భాగంగా మహిళలకు రాష్ట్ర ప్రభుత్వం పంపిణీ చేస్తున్న చీరలు వారి ఆత్మ గౌరవానికి ప్రతీకగా నిలుస్తున్నాయని వనపర్తిశాసన సభ్యులు తూడి మేఘా రెడ్డి అన్నారు. సోమవారం గోపాలపేట, రేవల్లి, ఏదుల, మండలాలకు సంబంధించి గోపాల్‌పేట మండల కేంద్రంలోని పద్మావతి ఫంక్షన్ హాల్‌లో, ఖిల్లా ఘణపురం మండల కేంద్రంలోనీ పద్మశాలి ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన ఇందిరా మహిళాశక్తి చీరల పంపిణీ కార్యక్రమానికి శాసన సభ్యులు తూడి మేఘా రెడ్డి, జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మహిళా – మిగతా4లో.

## డిసెంబర్ 1న సీఎం రేవంత్ సభ ఏర్పాట్లు ముమ్మరం

మక్తల్, నవంబరు 24 ప్రభాతవార్త : మక్తల్ నియోజకవర్గ కేంద్రంలో డిసెంబర్ ఒకటో తేదీన సీఎం రేవంత్ రెడ్డి పర్యటన సందర్భంగా మెగా కంపెనీ ప్రతినిధులతో కలిసి కాంగ్రెస్ టౌన్ ప్రెసిడెంట్ రవి కుమార్ ఏర్పాట్ల ను పరిశీలించారు. గొల్లపల్లి శివారు వద్ద నూతనంగా చేపట్టనున్న ఇంటిగ్రేటెడ్ స్కూలుకు సీఎం రేవంత్ రెడ్డి శంకుస్థాపన చేయడంతో పాటు, అక్కడ జరిగే బహిరంగ సభలోను సీఎం రేవంత్ రెడ్డి పాల్గొననున్నారని, అందుకు అనుగుణంగా ఏర్పాట్లను పరిశీలించారు. దీంతోపాటు మక్తల్ పేట కొడంగల్ ఎత్తిపోతల, నారయణపేట రహదారి పనులను సైతం సీఎం రేవంత్ రెడ్డి ప్రారంభించనున్నారని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర పాడి పశుసంవర్ధక, క్రీడా యువజన, మత్స్య శాఖ మంత్రి వాకిటి శ్రీహరి సూచన మేరకు మక్తల్ పట్టణ శివారులో నిర్మాణం చేపడుతున్న 150 పడకల ఆసుపత్రికి రహదారి పనులను రెవెన్యూ అధికారులు సర్వేయర్లతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా నూతనంగా రానున్న భారత్ మాల రోడ్డుతో పాటు మొత్తం ఐదు లింకు రహదారులను 150 పడకల ఆసుపత్రికి అనుసంధానంగా ఏర్పాటు చేస్తున్నట్లు మంత్రి వాకిటి శ్రీహరి చెప్పారని తెలియజేశారు. అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న 150 పడకల ఆసుపత్రికి నియోజవర్గ ప్రజలు చేరుకునేందుకు ఇలాంటి ఇబ్బందులు లేకుండా, అన్ని వైపులా నుంచి సజావుగా రాకపోకలు సాగించేలా రహదారుల ఏర్పాటు చేపడుతున్నామని అన్నారు. పరిశీలించిన వారిలో అధికారులు, సర్వేయర్లు, తదితరులు ఉన్నారు.

**150 పడకల ఆసుపత్రికి రహదారి ఏర్పాటు పరిశీలన**





సీఎం రేవంత్‌రెడ్డి మండల పర్యటన ఏర్పాట్లను పరిశీలిస్తున్న దృశ్యం



కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి

### మహిళా అభ్యున్నతి సాధికారతే

## ప్రభుత్వ లక్ష్యం

**ఇందిరమ్మ చీరలు, కళ్యాణలక్ష్మి చెక్కుల పంపిణీలో ఎమ్మెల్యే**

**నవాబ్‌పేట, నవంబరు 24 ప్రభాతవార్త :** మహిళా అభ్యున్నతికి, వారి సాధికారతకు కాంగ్రెస్ కట్టుబడి ఉందని, ప్రతీ మహిళను కోటీశ్వరాలుని చేయడమే తెలంగాణ ప్రభుత్వ ధ్యేయం అని ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి అన్నారు. సోమవారం నవాబుపేట మండల కేంద్రంలో ఇందిరమ్మ చీరలు, కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీలో భాగంగా స్వయం సహాయక సంఘాల మహిళలకు ప్రభుత్వం తరపున అందించే ఏకరూప చీరలు పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మహిళల అభ్యున్నతికి వారి కుటుంబాల ఆర్థిక స్థిరత్వానికి మహిళా సంఘాలు ఎంతగానో తోడ్పడుతున్నాయన్నారు. రాష్ట్ర ప్రభుత్వం మహిళల కోసం తీసుకొస్తున్న అనే సంక్షేమ పథకాలను వివరించారు. అన్ని రంగాలలో మహిళలు మరింతగా అభివృద్ధి – మిగతా4లో.

## బీమా సౌకర్యాన్ని సద్వినియోగం చేసుకోవాలి

**గద్వాల టౌన్, నవంబర్ 24, ప్రభాతవార్త:** తెలంగాణ భవన, ఇతర నిర్మాణ కార్మిక సంక్షేమ మండలి లో అర్హులైన కార్మికులందరూ తమ పేర్లను నమోదు చేసుకుని, బీమా సౌకర్యాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ బి.ఎం.సంతోష్ అన్నారు. సంక్షేమ మండలి బీమా పెంపు అవగాహన సదస్సు కార్యక్రమంకు సంబంధించిన కరపత్రాలు, గోడపత్రికలను సోమవారం కలెక్టర్ చాంబర్లో సంబంధిత అధికారులతో కలిసి విడుదల చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గతంలో సహజ మరణం పొందిన కార్మికులకు రూ. లక్ష బీమా అందుతుండగా, ప్రస్తుతం రూ.2 లక్షల బీమా డబ్బులు ఇవ్వడం జరుగుతుందన్నారు. ప్రమాదవశాత్తు మరణించే వారి కుటుంబాలకు ప్రభుత్వం రూ.6 లక్షల నుంచి రూ.10 లక్షలకు బీమా పెంచడం జరిగిందన్నారు. సహజ మరణానికి సంబంధించి లేబర్ గుర్తింపు కార్డు, ఆధార్ ఒరిజినల్ కార్డు, మరణ ధ్రువీకరణ పత్రం, నామిని ఆధార్ కార్డు, బ్యాంకు పాస్ పుస్తకం కాపీ, ప్రమాద మరణానికి సంబంధించి అదనంగా ఎఫ్ఐఆర్ కాపీ, పోస్టుమార్టం రిపోర్టును మీ-సేవ ద్వారా దరఖాస్తు చేసుకుని, లబ్ధి పొందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సహాయ కార్మిక అధికారి వేణుగోపాల్, అబ్రహం పాల్గొన్నారు.



గోడ పత్రికను విడుదల చేస్తున్న కలెక్టర్ , అధికారులు

## వరి ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

**ఉప్పునుంతల, నవంబరు 24 ప్రభాతవార్త :** ఇందిరా క్రాంతి పథం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సోమవారం మండలంలోని కాంసానిపల్లి రైతు వేదిక వద్ద ప్రారంభించారు. రైతులు పండించిన వరి ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాల వద్దని విక్రయించాలని మధ్యదళారులకు తావివ్వకుండా రైతు నేరుగా కొనుగోలు కేంద్రం వద్దకు ధాన్యాన్ని తీసుకొచ్చి విక్రయించాలని మాజీ ఎంపీపీ తిప్పర్తి అరుణా నర్సింహారెడ్డి సూచించారు. ప్రభుత్వం అందిస్తున్న మద్దతు ధరతో పాటు బోనస్ పొందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపి అరుణ నరసింహారెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, సీనియర్ న్యాయవాది, కంసానిపల్లి మాజీ సర్పంచ్ కర్నే లక్ష్మీనారాయణ, శ్రీ ఉమామహేశ్వర దేవస్థాన కమిటీ డైరెక్టర్ కట్ట శేఖర్ రెడ్డి, పంచాయతీ కార్యదర్శి సురేష్, ఐకెపి రాజు, సిఎం వెంకటయ్య, మాగాణి శ్రీనివాసులు, కొట్టే శ్రీనివాస్ యాదవ్, సుల్తాన్, రైతులు పాల్గొన్నారు.



కంసానిపల్లిలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభిస్తున్న నాయకులు

## తపస్ ఊట్కూర్ మండల నూతన కమిటీ ఎన్నికలు

**కుంటిమారి కృష్ణ అధ్యక్షుడు, గోపాల్ ప్రధాన కార్యదర్శిగా ఏకగ్రీవం**

**ఊట్కూర్,నవంబరు 24 ప్రభాతవార్త :** నారాయణ పేట జిల్లా కేంద్రంలోని స్థానిక శిశుమందిర్ ఉన్నత పాఠశాలలో తపస్ రాష్ట్ర, జిల్లా బాధ్యుల ఆధ్వర్యంలో సమావేశం జరిగింది. ఈ సమావేశంలో తపస్ ఊట్కూర్ మండల కొత్త కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల అధ్యక్షుడిగా కుంటిమారి కృష్ణ, ప్రధాన కార్యదర్శిగా గోపాల్‌ను ఏకగ్రీవంగా ఎంపిక చేసినట్లు తపస్ జిల్లాసమన్వయకర్త నర్సింగప్ప ప్రకటించారు. ఈసందర్బంగా నూతనఅధ్యక్షుడు, కార్యదర్శులు మాట్లాడుతూ ఉపాధ్యాయ,విద్యారంగ సమస్యల పరిష్కారంలో తపస్ ఎల్లప్పుడూ ముందుంటుందని తెలిపారు. అలాగే మండలంలోని ఉపాధ్యాయ సమస్యలతోపాటు విద్యార్థుల విద్యా ప్రగతికి రాబోయేరోజుల్లో సంఘం తరఫునసేవలను మరింత విస్తృతంచేస్తామని హామీ ఇచ్చారు.





## నేడు దేవరకద్ర ఎమ్మెల్యే పర్యటన

**దేవరకద్ర, నవంబరు 24 ప్రభాతవార్త:** దేవరకద్ర మండల కేంద్రంలో నేడు దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి పర్యటించనున్నారని దేవరకద్ర మండల అధ్యక్షులు అంజిల్ రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా ఉదయం 08:00 గంటలకు దేవరకద్ర మండల పరిధిలోని బస్వాయిపల్లి గ్రామంలో బస్వాయిపల్లి నుండి నందిపేట వరకు బీటీ రోడ్డుకు భూమి పూజ కార్యక్రమంలో పాల్గొంటారు. అనంతరం ఉదయం 8:45 గంటలకు గద్దె గూడెం గ్రామంలో, గద్దె గూడెం నుండి కోటకద్ర వరకు బీటీ రోడ్డుకు భూమి పూజ, ఉదయం 09: 30 నిమిషాలకు చిన్న రాజమూరు గ్రామంలో చిన్న రాజమూరు నుండి వాయ నాగన్నపల్లి, కోయిల్ సాగర్ వరకు బిటి రోడ్డు కు భూమి పూజ, ఉదయం 10:30 నిమిషాలకు నాగారం గ్రామంలో నాగారం పిడబ్ల్యుడి రోడ్డు నుండి దాడి తాండ వరకు బిటి రోడ్డుకు భూమి పూజ, తదనంతరం ఉదయం 11 గంటలకు దేవరకద్ర మండల కేంద్రంలోని శ్రీనివాస్ గార్డెన్ లో ఇందిరా మహిళా శక్తి మహిళా మణులకు చీరల పంపిణీ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి పాల్గొంటారని దేవరకద్ర మండల అధ్యక్షులు అంజిల్ రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా దేవరకద్ర మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, ముఖ్య నాయకులు, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు, మహిళా కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు ప్రతి ఒక్కరు ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని దేవరకద్ర మండల అధ్యక్షులు అంజిల్ రెడ్డి కోరారు.



అంజిల్ రెడ్డి

## ముమ్మురంగా గ్రామాల్లో ఇందిరమ్మ చీరల పంపిణీ

**ఇటిక్యాల నవంబర్ 24, ప్రభాతవార్త :** రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ జయంతిని పురస్కరించుకొని గ్రామాలలో అధికారుల సమక్షం మహిళా సమాక్య సభ్యులకు ఇందిరమ్మ చీరలను పంపిణీ చేస్తుంది. సోమవారం ఎర్రవల్లి మండల పరిధిలోని పుటాన్ దొడ్డి గ్రామంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వెంకటేష్ యాదవ్. సమాఖ్య సభ్యుల ఆధ్వర్యంలో మహిళా సంఘ సభ్యులకు ప్రభుత్వం పంపించిన ఇందిరమ్మ చీరలను మహిళలకు పంపిణీ చేశారు. అదేవిధంగా ఇటిక్యాల మండలంలోని చాగాపురం గ్రామంలో సోమవారం మండల వ్యవసాయ అధికారి రవికుమార్. పంచాయతీ కార్యదర్శి రవి గౌడ్. మండలం మైనార్టీ సెల్ అధ్యక్షుడు అల్లా బకాష్. బుక్ కీపర్ సత్య రెడ్డి. గ్రామ అధ్యక్షుడు చాంద్ బా ష. ఉపాధ్యాయులు. అదేవిధంగా ఆయా గ్రామాలలో కూడా ఇందిరమ్మ చీరలను కాంగ్రెస్ పార్టీ నాయకులు మహిళా సమైక్య సభ్యులు మహిళలకు చీరలను పంపిణీ చేశారు..




ఇందిరమ్మ చీరలను పంపిణీ చేస్తున్న మండల పార్టీ అధ్యక్షులు వెంకటేష్ యాదవ్

## సబ్సిడీపై వరి విత్తనాలు

**మండల వ్యవసాయ శాఖ అధికారి కొర్ర రమేష్**

**ఉప్పునుంతల, నవంబరు 24 ప్రభాతవార్త :** జాతీయ ఆహార భద్రత పథకం పరిధిలో ఉన్న రైతులకు వరి విత్తనాలను సబ్సిడీపై అందించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకున్నట్లు మండల వ్యవసాయ అధికారి కొర్ర రమేష్ తెలిపారు. మండలానికి కేటాయించిన వరి రకం కెఎన్ఎం 1638 విత్తన బస్తాలు రైతులకు అందుబాటులో ఉన్నట్లు ఎఓ వివరించారు. వరి సాగు ప్రోత్సాహానికి ప్రభుత్వ మద్దతుతో 25 కిలోల సబ్సిడీ బస్తాలు మొత్తం 120 మాత్రమే అందుబాటులో ఉన్నాయని అర్హులైన రైతులు సబ్సిడీపై వరి విత్తనాలు సద్వినియోగం పరుచుకోవాలని ఆయన సూచించారు. కావలసిన రైతులు పట్టాదారు పాస్ పుస్తకం, ఆధార్ కార్డు, మొబైల్ ఫోన్ నెంబర్ వివరాలతో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. సబ్సిడీ పై వరి విత్తనాలు కావాల్సిన రైతులు అధికారులకు కావలసిన పత్రాలు సమర్పించి రైతుల పేర్లు నమోదు చేయించుకోవాలని, మండల కేంద్రమైన ఉప్పునుంతల ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం కార్యాలయంలో విత్తన బస్తాలు పంపిణీకి సిద్ధంగా ఉన్నట్లు మండల వ్యవసాయ శాఖ అధికారి కొర్ర రమేష్ వెల్లడించారు. రైతు సోదరులు ప్రభుత్వం అందిస్తున్న సబ్సిడీ వరి విత్తనాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఎఓ కోరారు.

## శ్రీవారి సేవలో చిన్న రాజమూర్ దేవస్థాన చైర్మన్

**దేవరకద్ర, నవంబరు 24 ప్రభాతవార్త:** తిరుమల శ్రీవారి సేవలో చిన్న రాజమూర్ దేవస్థాన చైర్మన్ రాఘవేంద్ర చారి పాల్గొన్నారు. ఈ సందర్భంగా తిరుమల అఖండ హరినామ సంకీర్తనలో పాల్గొనడానికి తిరుమల చేరుకున్న చిన్న రాజమూరు శ్రీ శ్రీ వీరాంజనేయ స్వామి భజన భక్తులు. సోమవారం తిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజ అనంతరం తీర్థప్రసాదాలు అందుకున్నారు. ఈ కార్యక్రమంలో శ్రీశ్రీ వీరాంజనేయ స్వామి భజన మండలి భక్తులు తదితరులు పాల్గొన్నారు.



# మహిళల అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యం : ఎమ్మెల్యే జిఎంఆర్

**మూసాపేట్, నవంబరు 24 ప్రభాతవార్త :** ప్రజాపాలన రెండు సంవత్సరాలు పూర్తి చేసుకుంటున్న సందర్భంగా తెలంగాణ ప్రభుత్వం తరఫున ఆడబిడ్డలకు చీర పెట్టి గౌరవించాలని భావించిన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలోని ప్రజా ప్రభుత్వం రాష్ట్రంలో కోటి మంది ఆడ బిడ్డలకు కోటి చీరలు పంపిణీ కార్యక్రమంలో నియోజకవర్గ ఎమ్మెల్యే జి.మధుసూదన్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళల అభివృద్ధి సంక్షేమ లక్ష్యంగా ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శ్రీకారం చుట్టారని అన్నారు, తెల్ల రేషన్ కార్డ్ ఉండి 18 ఏళ్ల పూర్తి అయిన ప్రతి మహిళకు ఇందిరమ్మ చీరలను పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. మహిళల అభివృద్ధి, సంక్షేమమే లక్ష్యంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మహిళ సంఘాలను బలోపేతం చేయాలని ప్రభుత్వం ఏర్పాటైన మొదటి రోజు నుంచి కోటి మంది మహిళల్ని కోటీశ్వరులను చేయాలని సంకల్పించుకున్నారని ప్రస్తుతం తెలంగాణ రాష్ట్రంలో మహిళా సంఘాలలో మొత్తం 67 లక్షల మంది మహిళలు సభ్యులుగా ఉన్నారని , రాబోయే రోజుల్లో సంఘాలలో కోటి మందిని పెంచి వారిని కోటీశ్వరులను చేయాలని ప్రజా ప్రభుత్వం నిర్ణయించుకుందని తెలిపారు. అంతేకాక ప్రభుత్వం ఏర్పడ్డ సంవత్సర కాలంలోనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రజా ప్రభుత్వం మహిళా సంఘాలకు 20వేల కోట్ల రూపాయల వడ్డీ లేని రుణాలు అందించిందని గుర్తుకు చేశారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం రాష్ట్రాన్ని అప్పుల పాలు చేసి పోతే, మన ప్రజా ప్రభుత్వం అట్టి అప్పులకు 6000 వేల కోట్ల మిత్తి కట్టుకుంటూ, ఇచ్చిన మాట మేరకు ఒక్కొక్కటిగా హామీలను నెరవేరుస్తుందన్నారు, అందులో భాగంగా ఇప్పటికే మహిళలకు ఉచిత బస్ ప్రయాణం, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, 10 లక్షల ఆరోగ్య శ్రీ, 500లకే సిలిండర్, 2 లక్షల రుణమాఫీ, 500 బోనస్, సన్న బియ్యం, ఇందిరమ్మ ఇండ్లు ఇస్తున్నామని పేర్కొన్నారు, ఇల్లు రాలేదని ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, విడతల వారీగా అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు ఇస్తామని అన్నారు.గత 10 ఏళ్ల బిఆర్ఎస్ పాలనలో చేయలేనిది కాంగ్రెస్ ప్రభుత్వం రెండు సంవత్సరాల కాలంలో దేవరకద్ర నియోజకవర్గంలో ఇది అభివృద్ధి దిశగా అనేక సంక్షేమ పథకాలు ప్రారంభించి పనులు జరుగుతున్నాయని అన్నారు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వం తెలంగాణను ప్రపంచంతోనే పోటీ పడేలా కార్యచరణ రూపొందించి ముందుకు సాగుతుందని, మహిళలు సంతోషంగా ఉంటే వారి కుటుంబం తద్వారా రాష్ట్రం కూడా సంతోషంగా ఉంటుందని భావించి ముందుకు వెళ్తున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి మీరు అండగా ఉండాలని కోరారు . ఈ కార్యక్రమంలో మండల రెవెన్యూ అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, మహిళా సంఘాల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



మహిళలకు చీరలు అందజేస్తున్న ఎమ్మెల్యే జిఎంఆర్

## గ్రామపంచాయతీ ఎన్నికల్లో రిజర్వేషన్లపై స్పష్టతనివ్వాలి

**నారాయణ పేట, నవంబరు 24 ప్రభాతవార్త :** గ్రామపంచాయతీ ఎన్నికల్లో పార్టీ పరంగా రిజర్వేషన్లు ఎలా ఇస్తారో ప్రభుత్వం వెంటనే స్పష్టత ఇవ్వాలని ఎంపీ డీకే అరుణ డిమాండ్ చేశారు. పేట జిల్లా కేంద్రంలోని సత్యయాదవ్ గెస్ట్ హౌస్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడారు. 2011 జనాభా లెక్కల ప్రకారం ఎస్సీ, ఎస్టీ రిజర్వేషన్లు, కుల గణన ప్రకారం బీసీ రిజర్వేషన్లు, వార్డుల జనాభా ఆధారంగా రిజర్వేషన్లు ఇవ్వడంలో పారదర్శకత లేకపోవడం ఆందోళనకరమని ఆమె విమర్శించారు. రెండు సంవత్సరాలుగా కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పటికీ పేట,మక్తల్ నియోజకవర్గాల్లో అభివృద్ధి పనులు పూర్తిగా శూన్యమైపోయాయని చెప్పారు. కేసీఆర్ కేటీఆర్,హరీష్ రావు తమ నియోజకవర్గాలను ఏ విధంగా అభివృద్ధి చేసుకున్నారో అదే తరహాలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కూడా కేవలం కొడంగల్‌కే ప్రాధాన్యత ఇవ్వడం సరైంది కాదని ఆమె పేర్కొన్నారు. సర్పంచుల పదవీకాలం ముగిసిన తర్వాత ఎన్నికలను ఇంతకాలం లేటు చేసిన ప్రభుత్వం, ఇప్పుడు కేంద్రం వద్ద పెండింగ్‌లో ఉన్న మూడు వేల కోట్ల నిధుల కోసం హడావుడిగా ఎన్నికలు నిర్వహించడం ప్రజలను మోసం చేసే చర్యేనని విమర్శించారు. రెండేళ్లుగా ఇవ్వని ఇందిరమ్మ చీరలను ఎన్నికల ముందు మాత్రమే పంపిణీ చేయడం మహిళలను చేసిన మోసం తప్ప మరేదీ కాదని అరుణ తెలిపారు. చేనేత చీరల బదులు పవర్‌లూమ్ చీరలను పంపిణీ చేయడం కూడా అన్యాయం అని ఆమె అభిప్రాయపడ్డారు. ఇందిరమ్మ ఇళ్లు పార్టీ కార్యకర్తలకు కాకుండా నిజమైన అర్హులైన నిరుపేదలకు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ఇందిరమ్మ ఇళ్ల నిధుల్లో ప్రధాని ఆవాస్ యోజన నిధులు కూడా భాగమని ప్రభుత్వం గుర్తుంచుకోవాలని ఆమె సూచించారు. మండలాల విభజనలో సమాన జనాభా ప్రమాణాలు తప్పక పాటించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఆమె విజ్ఞప్తి చేశారు. నారాయణపేట, మక్తల్ నియోజకవర్గాల్లో రహదారుల పరిస్థితి అత్యంత దారుణంగా మారిపోయిందని తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షుడు సత్యయాదవ్, సీనియర్ నాయకులు నామాజీ నాగురావు, రతంగ్ పాండు రెడ్డి, పగుడాకుల శ్రీనివాస్, కొండయ్య, భాస్కర్, లక్ష్మి, శ్యాంసుందర్, లక్ష్మీకాంత్ రెడ్డి, బలరాం రెడ్డి, రఘురామయ్య గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎంపి డికె అరుణ

## ప్రతి ఒక్కరి ఆశీర్వాదం ప్రభుత్వంపై ఉండాలి

**కోటి మంది మహిళలకు ఇందిరమ్మ చీరలు పంపిణీ చేయడమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యం : మాజీ ఎంపీపీ అరుణా నర్సింహారెడ్డి**

**ఉప్పునుంతల, నవంబరు 24 ప్రభాతవార్త :** కోటి మంది మహిళలకు ఇందిరమ్మ చీరలు పంపిణీ చేయడమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, మాజీ ఎంపీపీ అరుణ నరసింహారెడ్డి అన్నారు. సోమవారం తమిళనాడు ఏఐసీసీ పరిశీలకులు, టిపిసిసి ఉపాధ్యక్షుడు, నాగర్ కర్నూల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, అచ్చంపేట ఎమ్మెల్యే డా. చిక్కుడు వంశీకృష్ణ ఆదేశాల మేరకు మండలంలోని కంసానిపల్లి గ్రామంలో ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన స్వయం సహాయక సంఘాల సభ్యులకు పుట్టింటి కానుకగా మహిళల ఉన్నతి తెలంగాణ ప్రగతి కార్యక్రమం చేపట్టి ఇందిరమ్మ చీరల పంపిణీ చేస్తున్నామని పేర్కొన్నారు. ఈ పంపిణీ కార్యక్రమంలో మాజీ ఎంపిపి అరుణ నరసింహారెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, సీనియర్ న్యాయవాది కంసానిపల్లి మాజీ సర్పంచ్ కర్నే లక్ష్మీనారాయణ, శ్రీ ఉమామహేశ్వర దేవస్థాన కమిటీ డైరెక్టర్ కట్ట శేఖర్ రెడ్డి, పంచాయతీ కార్యదర్శి సురేష్, ఐకెపి సిసి రాజు,సీఎం వెంకటయ్య, మాగాణి శ్రీనివాసులు, కొట్టే శ్రీనివాస్ యాదవ్, సుల్తాన్,మహిళలు పాల్గొన్నారు.



కంసానిపల్లి లో మహిళలకు ఇందిరమ్మ చీరల పంపిణీ

## అర్హులందరికీ ఇందిరమ్మ ఇల్లు పంపిణీ చేస్తాం

**ఆత్మకూర్ నవంబర్ 24. ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టినటువంటి ఇందిరమ్మ ఇంటి నిర్మాణాల పంపిణీకి సంబంధించి అర్హులైన వారందరికీ ఇందిరమ్మ ఇల్లు అందజేసేలా కృషి చేస్తామని ఆత్మకూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నల గొండ శ్రీనివాసులు ఇందిరమ్మ ఇంటి కమిటీ సభ్యులు గాలిపంపు శ్రీనివాసులు తదితరులు అన్నారు. సోమవారం రోజు ఆత్మకూరు పట్టణంలోని ఐదవ వార్డులో ఇందిరమ్మ ఇంటి లబ్ధిదారులకు భూమి పూజ నిర్వహించిన అనంతరం వారు మాట్లాడుతూ పేదోడి ఇంటికాడను సార్థకం చేయడమే లక్ష్యంగా రాష్ట్ర పాడి పరిశ్రమ అభివృద్ధి శాఖ మంత్రివర్యులు వాకిలి శ్రీహరి కృషి చేస్తున్నారని మక్తల్ నియోజకవర్గంలోని ప్రతిగ్రామంలో అర్హులైన ప్రతి ఒక్కరికి రాజకీయాల కతీతంగా ఇండ్ల కేటాయింపు జరుగుతుందని పేర్కొన్నారు. ఇందిరమ్మ ఇంటి లబ్ధిదారులు ప్రభుత్వాన్నిబంధనల మేరకు దళిత వ్యక్తిని పూర్తిచేసేందుకు చర్యలు చేపట్టాలని ఇంటి నిర్మాణాలు పూర్తయిన వెంటనే బిల్లులు అధికారులు చెల్లించడం జరుగుతుందని ఈ విషయంపై మధ్యవర్తిలను ఆశ్రయించకుండా నేరుగా ఇందిరమ్మ ఇంటి లబ్ధిదారులు బిల్లులు పొందవచ్చని సూచించారు.ఒక ఆత్మకూరు పట్టణంలోనే దాదాపు 350 ఇంటి నిర్మాణాలను పూర్తి చేసేందు కు ప్రణాళికబద్ధంగా రాష్ట్ర మంత్రి చర్యలు తీసుకుంటున్నారని రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో మంత్రివర్యులు వాకిటి శ్రీహరికి అండదండగా నిలుస్తూ చేయూతనందించాలని వారు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఆత్మకూరు మున్సిపల్ వార్డు అధికారి అశోక్ కాంగ్రెస్ పార్టీ నాయకులు వీర్లదిన్నె శ్రీనివాసులు బాల మన్యం రఫిక్ హమాలీ ఆంజనేయులు తదితరులతో పాటుగా పలువురు పాల్గొన్నారు.



ఇంటి నిర్మాణానికి భూమి పూజ చేస్తున్న కాంగ్రెస్ నాయకులు

## రైతుల కోసం కేసులే కాదు జైలుకెళ్లడానికైనా సిద్ధం

**రైతుల కోసం ధర్నా చేస్తే కేసులు పెడతారా**

**ట్యాంక్ బండ్ పైన కట్టడాలు నిషిద్ధం**

**మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి**

**మక్తల్ టౌన్, నవంబరు 24 ప్రభాతవార్త :** కళ్ళ ముందు రైతులకు అన్యాయం జరుగుతుంటే రోడ్డు పై ధర్నా చేస్తే ప్రతిపక్ష నేతలపై కేసులు నమోదు చేయించడం కక్షపూరిత రాజకీయ చర్యలకు నిదర్శనమని మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి అన్నారు. పార్టీ క్యాంపు కార్యాలయంలో పట్టణ అధ్యక్షుడు చిన్న హనుమంతు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశానికి హాజరైన ఆయన మాట్లాడుతూ రైతుల నుండి పత్తి కొనుగోలు చేసే జిన్నింగ్ అండ్ సిసిఐ వారు అక్రమ లావాదేవీల వల్ల పత్తి కొనుగోలు బంద్ చేశారని, ఉమ్మడి జిల్లాలోని జిన్నింగ్ మిల్లులో పత్తి ఖరీదు చేస్తుంటే ఇక్కడ పత్తి కొనుగోలు చేయకపోవడంపై రైతులు నిరసన తెలుపుతుంటే మద్దతుగా వెళ్ళామని అన్నారు. ఇక ధర్నా చేస్తున్నప్పుడు పక్క నియోజకవర్గం సీఐ రైతులని వ్యంగ్యంగా మాట్లాడినందుకు ఆగ్రహం చెందిన రైతులు ధర్నాను ఉధృతం చేశారని, పోలీసులు పద్ధతి మార్చుకోవాలన్నారు. కేసులు చేస్తే భయపడేది లేదని ఆయన అన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ స్త్రీలను కించపరుస్తూ మాట్లాడతారా వాష్ రూమ్స్ అనే పదం పలకడానికి ఏమైందని అంటూ ప్రశ్నించారు. వినాయకుడు, దుర్గామాత బతుకమ్మలను నిమజ్జనం చేసే చెరువు పక్కన టాయిలెట్స్ ఎలా కడతారని ఆ టాయిలెట్స్ మురుగంత ఎక్కడికి వెళుతుందని ప్రశ్నించారు. అవి తిన్న చేపలు ఏమవుతాయి ఆ చేపలను మళ్లీ ఎవరు తినాలి అంటూ ఎదురు దాడికి దిగారు. యూత్ ని వెధవలు అంటారా ఎవరు వెధవలు అందరికీ తెలుసనీ అన్నారు. సర్పంచ్ నుంచి మంత్రిదాకా పదవుల్లో ఎంతవరకు మక్తల్ నియోజకవర్గం కి ఏమి చేశారో చూయించండి అని ధ్వజమెత్తారు. అభివృద్ధి కొరకై చెరువు కట్టపై కూర్చుని మాట్లాడుదాం రా అంటూ సవాల్ విసిరారు. చెరువు కట్టపై జరుగుతున్న నిర్మాణాలకు ఎటువంటి శాఖల నుండి అనుమతులు లేవని తేల్చి చెప్పారు. రైతులకు మద్దతుగా సంఘీభావం తెలిపితే కేసులు నమోదు చేస్తారా ఇదేం అరాచకం అని ప్రశ్నించారు. కేసులకే కాదు నియోజకవర్గం అభివృద్ధి కోసం ప్రాణాలర్పించిన కుటుంబం మాదనీ కేసులకు భయపడే ప్రసక్తే లేదని అన్నారు. మీరు రూలింగ్ లో లేనప్పుడు ధర్నాలు చేస్తే టిఆర్ఎస్ పార్టీ అలానే చేసిందా అని ప్రశ్నించారు. అనవసరంగా మాట్లాడితే మాట పడబోమని మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి ధ్వజమెత్తారు. ఈ కార్యక్రమంలో టౌన్ టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు చిన్న హనుమంతు, మాజీ మార్కెట్ చైర్మన్ నరసింహ గౌడ్, వార్డ్ కౌన్సిలర్ మొగలప్ప, బిఆర్ఎస్ నాయకులు జుట్ల శంకర్, అన్వర్ హుసేన్, అభి ,ఈశ్వర్ యాదవ్, బసంత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



విలేఖరుల సమావేశంలో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి

## భక్తులకు అన్నదానం



భక్తులకు అన్నదానం చేస్తున్న దృశ్యం

**దేవరకద్ర, నవంబరు 24 ప్రభాతవార్త:** దేవరకద్ర మండల కేంద్రంలోని శ్రీ శ్రీ సద్గురు ఈశ్వర వీరప్పయ్య స్వామి ఆవరణలో అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. అన్న ప్రసాద దాతలు వింజమూర్ కృష్ణారెడ్డి, లావణ్య దంపతులు దేవరకద్ర వారు అన్న ప్రసాద వితరణ నిర్వహించారు. అన్ని దానాల కన్నా అన్నదానం గొప్పదని దానిని సద్వినియోగం చేసుకోవాలని వారు అన్నారు. ప్రతి సోమవారం ఆలయ ప్రాంగణంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించేది ఆనవాయితీగా వస్తుందని ఆలయ అర్చకులు నాగరాజు స్వామి అన్నారు. ఈ కార్యక్రమంలో భక్తులు, తదితరులు పాల్గొన్నారు.

## పంచాయతీ రిజర్వేషన్లు ఖరారు

**బిజినేపల్లి, నవంబరు 24 ప్రభాతవార్త:** పంచాయితీ ఎన్నికల నిర్వహణకు ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు పూర్తి చేసింది. ఆయా గ్రామాల వారీగా ఎన్నికల నిర్వహణ కోసం రిజర్వేషన్లను ఖరారు చేసింది. మండలంలోని 34 గ్రామ పంచాయతీలకు సంబంధించి రిజర్వేషన్లు ఈ విధంగా ఉన్నాయి. అల్లీపూర్ (జనరల్), వెంకటాపూర్ (జన రల్), సల్కర్ పేట (జనరల్), వసంతాపూర్ (జనరల్), వెల్గొండ (జనరల్), కారుకొండ (జనరల్ మహిళ), నందివడ్డెమాన్ (జనరల్ మహిళ), బోయాపూర్ (జనరల్ మహిళ), లట్టుపల్లి (జనరల్ మహిళ), లింగసానిపల్లి (జనరల్ మహిళ), మమ్మాయిపల్లి (జనరల్ మహిళ), గౌరారం (బీసీ), మహదేవునిపేట (బీసీ), మంగనూర్ (బీసీ), వట్టెం (బీసీ మహిళ), గంగారం (బీసీ మహిళ), ఖానాపూర్ (బీసీ మహిళ), గుడ్లనర్వ (ఎస్సీ), పాలెం (ఎస్సీ), శాయిన్‌పల్లి (ఎస్సీ), బిజినేపల్లి (ఎస్సీ మహిళ), పోలెప ల్లి (ఎస్సీ మహిళ), చిన్నపీర్ తండా (ఎస్టీ), గౌరారం తండా (ఎస్టీ),, భీమ్యాతండా (ఎస్టీ), మీట్యాతండా (ఎస్టీ), పెద్దతండా (ఎస్టీ), కారుకొండ తండా (ఎస్టీ), ఎర్రకుంట తండా (ఎస్టీ), ఉడుగుల కుంట తండా (ఎస్టీ మహిళ), వసురాం తండా (ఎస్టీ మహిళ), రాంరెడ్డిపల్లి తండా (ఎస్టీ మహిళ), నక్కల చెరువు తండా (ఎస్టీ మహిళ), బోరు సుగడ్డ తండా (ఎస్టీ మహిళ), కల్వకుంట్ల తండా (ఎస్టీ మహిళ) గ్రామపంచాయతీ రిజర్వేషన్లు ఖరారు చేశారు.

## మాజీ ఎమ్మెల్యే సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరిన ఎర్రవల్లి పల్లె నిర్మల

**పార్టీ కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించిన మాజీ ఎమ్మెల్యే**




కాంగ్రెస్ పార్టీలో చేరిన పల్లె నిర్మల రాజు

**ఇటిక్యాల నవంబర్ 24, ప్రభాతవార్త:** అధికార కాంగ్రెస్ పార్టీ లోకి శాంతినగర్ లోని సోమవారం ఎర్రవ ల్లి మండల కేంద్రానికి చెందిన పల్లె నిర్మల బి ఆర్ఎస్ పార్టీని వీడి కాంగ్రెస్ పార్టీలోకి చేరగా ఆమెకు ఏఐసీసీ కార్యదర్శి అలంపూర్ మాజీ ఎమ్మెల్యే సంపత్ కుమార్ కాంగ్రెస్ పార్టీ కండువా వేసి పార్టీ లోకి సాదరంగా ఆహ్వానించారు. పార్టీ చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలపై కాంగ్రెస్ పార్టీలో చేరినట్లు పల్లె నిర్మల రాజు తెలిపారు. పార్టీలో చేర్పించిన వారిలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ నీలి శ్రీనివాసులు. మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వెంకటేష్ యాదవ్. నాయకులు నర్సి రెడ్డి. పోతురాజు సోమనాద్రి తదితరులు పాల్గొన్నారు.

## పిచ్చి చెట్ల మధ్య ట్రాన్స్‌ఫార్మర్

**దేవరకద్ర, నవంబరు 24 ప్రభాతవార్త:** కౌకుంట్ల మండల కేంద్రంలోని మెయిన్ రోడ్డు పక్కన ట్రాన్స్ ఫార్మర్ ప్రమాద కరంగా ఉంది. ఎలాంటి రక్షణ లేకుండా చుట్టూ ముళ్ళకంప చెట్లు పెరిగిపోయాయి. ట్రాన్స్‌ఫార్మర్ ఆన్ ఆఫ్ చేయడానికి కూడా వీలు లేదు. అక్కడ ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందో తెలియని పరిస్థితి నెలకొంది. పొంచి ఉన్న ప్రమాదం తెలుసుకుని విద్యుత్ ఏఈ, విద్యుత్ అధికారులు నిరక్ష ్యం వీడి కంపచెట్లను తొలగించాలని రైతులు, ప్రజలు కోరుతున్నారు.



ట్రాన్స్‌ఫార్మర్ చుట్టు పిచ్చి మొక్కలు ఉన్న దృశ్యం

## ఇందిరా మహిళా శక్తి చీరల పంపిణీ చేసి ఎమ్మెల్యే



చీరలను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే కృష్ణ మోహన్ రెడ్డి

**గద్వాల టౌన్, నవంబర్24, ప్రభాతవార్త:** గద్వాల నియోజకవర్గం గట్టు మండలం పరిధిలోని ఆలూరు గ్రామంలో నిర్వహించిన ఇందిరా మహిళా శక్తి చీరల పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి ముఖ్యతిదులుగా హాజరై మహిళలకు చీరలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ....తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు అత్యంత ప్రాధాన్యత నిస్తుందని, ప్రభుత్వం ఏర్పడిన వెంటనే మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించడం జరిగిందనీ, అదేవిధంగా వివిధ రంగాలలో మహిళలు ఆర్థికంగా ఎదగాలనీ ప్రభుత్వం వారి కోసం ప్రత్యేక సంక్షేమ పథకాలను కల్పించిందన్నారు. మహిళా పొదుపు సంఘంలో ప్రతి ఒక్కరు సభ్యులుగా ఉండాలనీ, వివిధ కుటీర పరిశ్రమల ద్వారా వ్యాపారాలు చేసిమహిళలు ఆర్థికంగా ఎదగాలని వారు కోరారు. మహిళలు వివిధ వృత్తులు, వ్యాపారాలకు సంబంధించి ప్రావీణ్యం పొందేలా గద్వాలలో త్వరలోనే మహిళ శిక్షణ కేంద్రాన్ని ప్రారంభిస్తున్నట్లు పేర్కొన్నారు. మహిళలను గౌరవించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని, వారికి ఉచిత బస్సు ప్రయాణ అమలులో ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఆర్టీసీ అధికారుల దృష్టికి తీసుకెళుతున్నట్లు చెప్పారు. కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ మాజీ ఛైర్మన్ జంబు రామన్‌గౌడు, మాజీ ఎంపీపీ విజయ్, పిఏసిఎస్ ఛైర్మన్ వెంకటేష్, మాజీ ఎంపీటీసీ ఆనంద్ గౌడు, నాయకులు నర్సన్ గౌడు, మేస్త్రీ తిమ్మప్ప, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## వరి కొయ్యలను కాల్చరాదు

**- మండల వ్యవసాయాధికారి మురళీధర్**

**భూత్పూర్, నవంబర్ 24, ప్రభాతవార్త:** వరి కోతల అనంతరం కొయ్యలను ఎట్టి పరిస్థితుల్లో తగుల బెట్టరాదని భూత్పూర్ మండల వ్యవసాయాధికారి మురళీధర్ తెలిపారు. కోతల తర్వాత వరికొయ్యలనుతగులబెట్టకుండా, వరికొయ్యలు, దుంపలను పొలంలోనే కలియదున్నాలని రైతులకు సూచించారు. వరికొయ్యలను తగులబెట్టడం వల్ల భూమిలో కర్బన శాతం తగ్గి కొంత కాలానికి భూమి నిస్సారంగా మారుతుందని తెలిపారు. ఒక టన్ను వ్యర్థాలను తగుల బెట్టడం ద్వారా 60కిలోల కార్బన్ మొనాక్సైడ్, 1400కిలోలకార్బన్‌డయాక్సైడ్ వాతావరణంలో కలిసితద్వారా వాయు కాలుష్యం విపరీతంగా పెరుగుతుందని పేర్కొన్నారు. భూమిలో ఉన్న ఉపయోగకరమైన సూక్ష్మ జీవులు చనిపోయి, భూమిలో తేమ శాతం గణనీయంగా తగ్గుతుందని తెలిపారు. రైతులు ఈ విషయాన్ని గమనించి వరిపంట అవశేషాలను తగులబెట్టకుండా భూమిలో కలియదున్నడం ద్వారా భూసారం పెరిగిభూమికి అవసరమైన పోషకాలుపైరుకు అందుతాయని, సేంద్రీయ కర్మ శాతం పెరుగుతుందని తెలిపారు. సింగిల్ సూపర్ ఫాస్పేట్ లేదా డీకంపోజర్ల వంటివి ఉపయోగించి రైతులు భూమిలో కలియదున్నా లని భూత్పూర్ మండల వ్యవసాయాధికారి మురళీధర్ సూచించారు.

## జాతీయ స్థాయిలో మెరిసిన పులిమామిడి పాఠశాల విద్యార్థులు



మెడల్స్ సాధించిన విద్యార్థినీ, విద్యార్థులు

**ఊట్కూర్, నవంబరు 24 ప్రభాతవార్త :** రంగారెడ్డి జిల్లా కొత్తూరులో నిన్న నిర్వహించిన జాతీయ స్థాయి మార్షల్ ఆర్ట్స్ (కరాటే) పోటీల్లో ఊట్కూర్ మండలంలోని పులిమామిడి ఉన్నత పాఠశాల విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ చాటుతూ బంగారు పతకాలు, ప్రశంసాపత్రాలు సాధించి పాఠశాల, గ్రామానికి మంచి పేరును తెచ్చారు. ఈ పోటీల్లో పాఠశాల విద్యార్థులు తమ ప్రతిభతో అందరినీ ఆకట్టుకున్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు కోట్ల శ్రీనివాసులు వెల్లడించిన వివరాల ప్రకారం, కింది విద్యార్థులు జాతీయ స్థాయిలో పతకాలు సాధించారు. విజేతల జాబితా 1. హారిక బంగారు పతకం 2. రక్షి తబంగారు పతకం 3. చరణ్ బంగారు పతకం 4. కావ్యశ్రీ వెండి పతకం గత కొన్ని రోజులుగా కరాటే మాస్టర్ శేఖర్ పర్యవేక్షణలో పాఠశాలలో ప్రతిరోజు ఉదయం ప్రత్యేక శిక్షణలు నిర్వహించగా, ఆశిక్షణ ఫలితాలు ఇప్పుడుజాతీయ స్థాయిలో ప్రతిఫలించాయి. విద్యార్థులు బంగారుపతకాలు, మెరిట్ సర్టిఫికెట్లు సాధించడం పాఠశాల సిబ్బంది, తల్లిదండ్రులు, గ్రామ స్థులకు గర్వకారణంగా నిలిచింది. ఈవిజయాన్ని పురస్కరించుకుని పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమంలో ఉపాధ్యాయులువిద్యార్థులనుఅభినందించారు. విద్యార్థులు ఇలాంటివిజయాలు సాధించడం పాఠశాల ప్రతిష్ఠను మరింత పెంచుతుందని ఉపాధ్యాయులు అభిప్రాయపడ్డారు. కార్యక్రమంలో వెంకటేశ్వర్ గౌడ్, రాములు, రమణ, ఆనంద్, మహేష్, కుర్మయ్య, శివలీల, సునీత తదితరఉపాధ్యాయులు పాల్గొన్నారు. విజేతవిద్యార్థులకుగ్రామస్థులు, తల్లిదండ్రులు అభినందనలు తెలియజేస్తూ భవిష్యత్‌లో కూడా ఇటువంటి జాతీయ, అంతర్జాతీయ స్థాయి పోటీల్లో విజయాలు సాధించాలని కోరుకున్నారు.

## ఐకేపీ సెంటర్ ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యేకు వినతి

**రాజాపూర్, నవంబరు24 ప్రభాతవార్త:** వరి, మొక్కజొన్న పండించిన రైతులు విక్రయించు కునేందుకు అందుబాటులో వరికొనుగోలు కేంద్రం లేనందున వారు ఇబ్బందులు పడుతున్నారని, రైతుల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకుని ఐకేపీ సెంటర్‌ను ఏర్పాటు చేయాలని కోరుతూ సోమవారం రాజాపూర్ మండల కేంద్రానికి విచ్చేసిన ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డి కుచ్చర్‌కల్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే స్పందిస్తూ ఐకేపీ సెంటర్ ఏర్పాటు కోసం కృషి చేస్తానని తెలిపారు. ఎమ్మెల్యేకు అనిరుధ్ రెడ్డికి వినతిపత్రం ఇచ్చిన వారిలో ఏఎంసీ డైరెక్టర్ నాగిరెడ్డి, కుచ్చర్‌కల్ గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు మోటె సత్యం, బోయ శ్రీను, చాకలి కరుణాకర్, కుమ్మరి వెంకటయ్య, కుమ్మరి మల్లేష్ ఉన్నారు.

## నూతన ఎస్పీగా బాధ్యతలు స్వీకరించిన డి. సునిత

- మహిళలు, పిల్లల రక్షణ ఆధునిక పోలీసింగ్ ప్రాధాన్యం
- డ్రగ్స్ రహిత వనపర్తికై ప్రత్యేక కార్యాచరణ పథకం
- ఆన్లైన్ బెట్టింగ్ లకు పాల్పడితే కఠిన చర్యలు
- వనపర్తి జిల్లా ఎస్పీ డి. సునిత



జిల్లా ఎస్పీకి శుభాకాంక్షలు తెలియజేస్తున్న డీఎస్పీ

**వనపర్తి, నవంబరు 24 ప్రభాతవార్త:** వనపర్తి జిల్లా నూతన ఎస్పీగా డి.సునిత, అధికారికంగా బాధ్యతలు స్వీక రించారు. సోమవారం మధ్యాహ్నం ముందుగా వనపర్తి జిల్లా పోలీసు కార్యాలయంలో వనపర్తి డిఎస్పి వెంకటేశ్వరరావు పూల మొక్క అందజేసి స్వాగతం పలికారు. అనం తరం నూతన ఎస్పీ పోలీసుల గౌరవ వందనం స్వీకరించి కార్యాలయంలో పదవీ బాధ్యతలను అధికారికంగా స్వీకరించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ జిల్లా లో ప్రజలకు మరింత చేరువగా ఉండే పోలీసింగ్ విధానాన్ని అమలు చేస్తానని తెలిపారు. పారదర్శక పాలన, సమర్థమైన నేర నివారణ, సాంకేతిక ఆధారిత సమాచార వ్యవస్థలతో పోలీసు విభాగాన్ని బలోపేతం చేయనున్నట్లు తెలిపారు. ప్రజలకు స్పష్టమైన న్యాయం, వేగవంతమైన సేవ, భద్రతాభావం కల్పించడం పోలీసు శాఖ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. డ్రగ్ మాఫియా, చట్టవ్యతిరేక కార్యకలాపాలు, అవినీతి, అసాంఘిక ప్రవర్తనపై రాజీ లేకుండా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. వనపర్తి ప్రజల గౌరవం, భద్రత, ప్రశాంతత మా మొదటి ప్రాధాన్యం. మహిళలు, పిల్లలు భయం లేకుండా జీవించే వాతావరణం కల్పించడం పోలీసు శాఖ బాధ్యత చట్టం ముందు అందరూ సమానమే. ప్రజల నమ్మకం పెరిగితేనే సమర్థ, ప్రభావవంతమైన పోలీసింగ్ సాధ్యం అని తెలిపారు. ఆన్లైన్ బెట్టింగ్ కార్యకలాపాలు, ప్రమోషన్‌పై కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్పీ తెలిపారు. ఇటువంటి ప్లాట్‌ఫామ్‌లకు దూరంగా ఉండాలని ప్రజలకు సూచించారు. డ్రంక్ డ్రైవింగ్, ఓవర్ స్పీడింగ్‌పై జీరో టోలరెన్స్ అమలు చేస్తామని ఎస్పీ పేర్కొన్నారు. హెల్మెట్, సీట్‌బెల్ట్ తప్పనిసరి అని స్పష్టం చేశారు. వనపర్తి జిల్లాను రాష్ట్రంలో భద్రతా పరంగా ఒక ఆదర్శ జిల్లాగా తీర్చిదిద్దడం లక్ష్యమని స్పష్టం చేశారు. అనంతరం జిల్లాలోని పోలీసు అధికారులు నూతన ఎస్పీని మొక్కలు అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు.

## బాధిత కుటుంబానికి పరామర్శ

**బిజినేపల్లి, నవంబరు 24 ప్రభాతవార్త:** మండల కేంద్రం చదివిన గుడిసె నాగయ్య అనారోగ్యంతో మృతి చెందడంతో బాధిత కుటుంబాన్ని జర్నలిస్టు కరిగళ్ళ లలిత సుదర్శన్ పరామర్శించారు. మృతుని కుటుంబానికి మనోధైర్యం చెప్పి అండగా ఉంటామని భరోసా కల్పించారు. భవిష్యత్తులో సైతం కుటుంబానికి ఎల్లవేళలా తోడుగా ఉంటామని ధైర్యం చెప్పారు. తమవంతుగా కుటుంబానికి రూ. 5వేల ఆర్థిక సహాయాన్ని అందించి మనోధైర్యం కల్పించారు. కుటుంబాన్ని పరామర్శించిన వారిలో బీసంగోపాల్, కృష్ణయ్య, పరుశరాములు, రాములు, బాలస్వామి, శ్రీనివాసులు ఉన్నారు.

# మహిళా ఆర్థిక స్వావలంబనే కాంగ్రెస్ లక్ష్యం

**◆ జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్ రెడ్డి**



మహిళలకు చీరలు అందజేస్తున్న ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్ రెడ్డి

**బాలానగర్, నవంబరు24 ప్రభాతవార్త:** బాలానగర్ మండలంలోని ఎంపీడీవో కార్యాలయ సమావేశ మందిరంలో ఇందిరా మహిళా శక్తి సంబరాల్లో భాగంగా స్వయం సహాయక సంఘాల మహిళలకు ఇందిరమ్మ యూనిఫామ్ చీరలను జడ్చర్ల శాసన సభ్యులు జనంపల్లి అనిరుధ్ రెడ్డిపంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ ఆడబిడ్డలు తలెత్తుకునేలా నాణ్యమైన చీరలను పంపిణీ చేస్తున్నామన్నారు. మహిళల ఆర్థిక సామాజిక సాధికారత కోసం ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలు మరింత వేగంగా ప్రజలకు చేరేలా కృషి చేస్తామని ఈ సందర్భంగా ఆయన అన్నారు. గత ప్రభుత్వ హయాంలో బతుకమ్మ చీరలు కేవలం బిఆర్ఎస్ కార్యకర్తలకు మాత్రమే ఇచ్చారని, తమ ప్రజా పాలనలో అలా కాకుండా, ప్రతి ఒక్క మహిళకు ఇందిరమ్మ చీరలుఅందజేసేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు, ఇందిరమ్మ కమిటీ సభ్యులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ ఛైర్మన్ అశ్విని, మండల అధ్యక్షులు శంకర నాయక్, తహసిల్దార్ శ్రీనివాస్ రెడ్డి, ఎంపీఓ విజయ కుమారి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఆదిరమణారెడ్డి, ఓబిసి జిల్లాఛైర్మన్ తిరుపతి, వెంకట్‌రెడ్డి, వెంకటేశ్వర రెడ్డి, రాజేశ్వర్ రెడ్డి, యువజన కాంగ్రెస్‌మండల అధ్యక్షులు శ్రీనాథ్‌నాయక్, పుట్టమహేష్, కాంగ్రెస్‌నాయకులు, మండల అధికారులు, మహిళా సంఘాలఆడబిడ్డలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

**18 సంవత్సరాలు నిండిన ప్రతి మహిళకు ఇందిరమ్మ చీరల పంపిణీ**

**రాజాపూర్, నవంబరు 24 ప్రభాతవార్త:** 18 సంవత్సరాలు నిండిన ప్రతి మహిళకు ఇందిరమ్మ యూనిఫామ్ చీరలు అందజేయనున్నట్లు జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్ రెడ్డి అన్నారు. సోమ వారం రాజాపూర్‌లో స్వయం సహాయక సంఘాల మహిళలకు ఇందిరమ్మ యూనిఫాం చీరల పంపిణీ చేసిన ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి మాట్లాడుతూ మహిళల ఆర్థిక, సామాజిక సాధికారత కోసం ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలు మరింత వేగంగా ప్రజలకు చేరేలా కృషి చేస్తామని చెప్పారు. స్వయం సహాయక సంఘాలు గ్రామీణ మహిళలకు ఆత్మవిశ్వాసాన్ని, ఆర్థిక స్వావలంబనను అందించే వేదికలని, వాటిని మరింత బలోపేతం చేయడానికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. కేవలం మహిళా సంఘాల సభ్యులకే చీరలు పంపిణీ చేస్తామని కొందరు అంటున్నారని మహిళలు అవన్నీ నమ్మవద్దని 18సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ చీరలు అందుతా యన్నారు. మహిళలు ఎవరుఏమి చెప్పిన వాటిని పట్టించుకోవద్దని సంబంధిత అధికారులు చర్యలు తీసుకుని తెల్లరేషన్‌కార్డు ఉన్న ప్రతి మహిళకు ఇందిరమ్మ యూనిఫామ్ చీర అందుతుంద న్నారు. ఎవరికైనారానిచో సంబంధిత అధికారులకుకానీ, గ్రామాల్లో గలఇందిరమ్మ కమిటీ సభ్యులకు సమాచారం అందించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ ఛైర్మన్ గుమ్మళ్ల అశ్విని రాజశేఖర్ రెడ్డి, ఏఎంసీ వైస్‌ఛైర్మన్ జవాజి శేఖర్ గౌడ్, ఏఎంసీ డైరెక్టర్లు, తహసిల్దార్ రాధాకృష్ణ, ఎంపీడీవో విజయలక్ష్మి, పలువురు అధికారులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళలు అధిక సంఖ్యలో ఉన్నారు.

**యువత క్రీడల్లో రాణించాలి : ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డి**



కుస్తీ పోటీల్లో గోల్డ్‌మెడల్ సాధించిన గిరిప్రసాద్‌ను సన్మానిస్తున్న ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డి

**రాజాపూర్, నవంబరు 24 ప్రభాతవార్త:** నేటి యువత చదువుతో పాటు క్రీడల్లో రాణించాలని, అప్పుడే వారిలో ఉన్న ప్రతిభ ఏంటో తెలుస్తుందని జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి అన్నారు. రెజ్లింగ్ (కుస్తీ పోటీల్లో) గోల్డ్‌మెడల్ సాధించిన రాజాపూర్ మండలం అగ్రహారం పొట్లపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఏఎంసీ డైరెక్టర్ ఎ.సత్యనారాయణ కుమారుడు గిరిప్రసాద్‌ను సోమవారం రాజాపూర్ మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో నిర్వహించిన ఓ సమావేశంలో ఎమ్మెల్యే శాలువాకప్పి సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం సైతం క్రీడలకుప్రాధాన్యత కల్పిసోందని అన్నారు. గోల్డ్ మెడల్ సాధించిన గిరిప్రసాద్ కు మరిన్ని అవకాశాలు రావాలని ఆకాంక్షిస్తున్నట్లు ఎమ్మెల్యే పేర్కొన్నారు. సన్మాన కార్యక్రమంలో ఏఎంసీ డైరెక్టర్ ఎ.సత్యనారాయణ, తిర్మలాపూర్ యాదయ్య తదితరులు ఉన్నారు.

## నిలిచిపోయిన బీటీ రోడ్డు పనులు పునఃప్రారంభం



బిటి రోడ్డు పనులు పున: ప్రారంభించిన దృశ్యం

**ధన్వాడ, నవంబరు 24 ప్రభాతవార్త:** ధన్వాడ మండలం హనుమాన్‌పల్లి-చర్లపల్లి గ్రామాలను కలిపే ప్రధాన రహదారిపై బీటీ రోడ్డు పనులు మళ్లీ పునఃప్రారంభం కావడంతో స్థానిక ప్రజల్లో కొత్త ఆశలు చిగురించాయి. గతంలో నిధుల కొరత కారణంగా అర్ధాంతరంగా ఆగిపోయిన ఈ పనులు నెలల తరబడి పెండింగ్‌లోనే ఉండిపోయాయి. ప్రయాణికులు, విద్యార్థులు, రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతూ పలుమార్లు అధికారులకు, ప్రజాప్రతినిధులకు విజ్ఞప్తులు చేశారు. అయితే అప్పటివరకు స్పందన లేకపోవడంతో ప్రజల్లో స్వల్ప ఆవేదన నెలకొంది. గ్రామ పంచాయతీల ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో సోమవారం ఉదయం పనులు కొత్త ఊపుతో ప్రారంభం కావడంతో రెండు గ్రామాల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఇది కేవలం రోడ్డు పనుల పునఃప్రారంభమే కాక, తమ సమస్య పరిష్కారం దిశగా పడిన తొలి అడుగు అని భావిస్తున్నారు. స్థానిక పెద్దలు మాట్లాడుతూ ఈ రహదారి రెండు గ్రామాలకు ప్రాణాధారం లాంటిది. పంటలను మార్కెట్‌కు తరలించేందుకు రైతులు ఇబ్బందులు పడేవారు. పాఠశాలకు వెళ్లే పిల్లలు దుమ్ములో, గుంతలటి రాళ్లపై ప్రయాణిస్తూ ఎన్నో రోజులు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఇప్పుడు అయినా ప్రభుత్వం స్పందించి పనులు ప్రారంభించడం సంతోషకరం," అని అభిప్రాయపడ్డారు. సంబంధిత శాఖ అధికారులు పనులను వేగంగా పూర్తి చేసి, గ్రామాల మధ్య రవాణాను సౌకర్యవంతంగా మార్చేలా కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటామని భరోసా ఇస్తున్నారు. బీటీ రోడ్డు పూర్తికి చేరువ కావడంతో హనుమాన్‌పల్లి, చర్లపల్లి గ్రామాల్లో ఎన్నికల ముందు అభివృద్ధి శబ్దం మారుమోగుతోంది.

## వర్షానికి దెబ్బతిన్న రోడ్డుకు మరమ్మతులు



రోడ్డు మరమ్మత్తు పనులకు భూమి పూజ చేస్తున్న దృశ్యం

**కల్వకుర్తి, నవంబర్ 24 ప్రభాతవార్త:** కల్వకుర్తి నుండి కుర్మిద్ద రోడ్డు వర్షానికి అధ్వానంగా మారడంతో వాహనదారులు, ఆ రోడ్డులో వ్యవసాయం, ఇతర గ్రామాలకు వెళ్ళే రైతులు తదితరులు ఇబ్బందులు పడుతున్న సమస్యలను ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి దృష్టికి మాజీ సర్పంచ్ బృంగి ఆనంద్‌కుమార్ తీసుకెళ్ళారు. ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించి రోడ్డుకు మరమత్తులు చేపట్టాలని అదేశించారు. దీంతో సోమవారం రోడ్డు మరమ్మతు పనులకు మాజీ సర్పంచ్ బృంగి ఆనంద్‌కుమార్ కొబ్బరి కాయ కొట్టి ప్రారంభించారు. ఈసందర్భంగా కాలనీవాసులు, కుర్మిద్ద గ్రామ ప్రజలుఎమ్మెల్యే కృతజ్ఞతలు, ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు చిమ్ముల శ్రీకాంత్‌రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి మిర్యాల శ్రీనివాస్ రెడ్డి, నాయకులు చిన్నరాంరెడ్డి, పాండురంగారెడ్డి, సుధాకర్, రంగయ్య, పెద్దవెంకటయ్య, బాలరాజు, వెంకటయ్య, లింగం, ప్రసాద్, లక్ష్మణ్, శ్రీను, తిరుపతయ్య, కాలనీ వాసులు పాల్గొన్నారు.

## శ్రీకురుమూర్తి స్వామి హుండీ లెక్కింపు

**చిన్న చింతకుంట, నవంబరు 24 ప్రభాతవార్త :** పేదల తిరుపతిగా పేరుగాంచిన శ్రీ కురుమూర్తి స్వామి బ్రహ్మోత్సవాల సందర్భంగా వివిధ ప్రాంతాల నుంచి తరలివచ్చిన భక్త జనం స్వామివారిని దర్శించుకున్న అనంతరం మొక్కల రూపేనా స్వామివారి హుండీలో వేసిన నగదును సోమవారం లెక్కించారు. దేవస్థాన ఈవో మదనేశ్వర్ రెడ్డి, ఛైర్మన్ గౌని గోవర్ధన్ రెడ్డి, దేవాదాయ శాఖ పర్యవేక్షకులు శ్రీనివాస్ సమక్షంలో మూడవ హుండీని లెక్కించగా రూ.30 లక్షల 58వేల 980 నగదు రావడం జరిగిందని వారు తెలిపారు. గత బ్రహ్మోత్సవాల సందర్భంగా మూడవ హుండీ ఆదాయం రూ.31 లక్షల 35వేల 111 రావడం జరిగింది. గత సంవత్సరం మూడవ హుండీ కన్నా రూ.76,131లు తక్కువ రావడం జరిగిందని వారు తెలిపారు. మిశ్రమ బంగారం 5 గ్రాములు, మిశ్రమ వెండి 18 కేజీల 50 గ్రాములు, డాలర్లు కూడా భక్తులు వేసినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాలకమండలి సభ్యులు భాస్కరాచారి, కమలాకర్, నాగరాజు, గోపాల్, శ్రీధర్ రెడ్డి, ఉంద్యాల శేఖర్, రాఘవేందర్, భారతమ్మ, గౌని రాము, చక్రవర్ధన్ రెడ్డి, రాములు, భక్తులు కురుమూర్తి వెంకటేశ్వర రెడ్డి, ఆలయ అర్చకులువెంకటయ్య, సత్యనారాయణ, అనంతవిజయ్, లక్ష్మీనంసింహాచార్యులు, ఆలయ సిబ్బందితో పాటు భక్తులు పాల్గొన్నారు.



శ్రీకురుమూర్తి స్వామి హుండీ లెక్కిస్తున్న దృశ్యం

## శనైశ్చరస్వామి ఆలయంలో అదనపు కలెక్టర్ పూజలు

**బిజినేపల్లి, నవంబరు 24 ప్రభాతవార్త:** నంది వడ్డేమాన్ గ్రామంలో వెలిసిన శనీశ్వర స్వామి ఆలయంలో సోమవారం మహబూబ్‌నగర్ అదనపు కలెక్టర్ మధుసూదన్‌నాయక్ ప్రత్యేకపూజల్లో పాల్గొన్నారు. ఆలయ అర్చకులు గవ్వ మఠం శాంతి కుమార్ పూర్ణకుంభంతో అదనపు కలెక్టర్‌కు స్వాగతం పలికారు. జేష్టా దేవి సమేత శనీశ్వర స్వామి వారికి పేద బ్రాహ్మణుల మంత్రోచ్చారణ మధ్య ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం నందీశ్వర స్వామి ఆలయంలో శివుడికి జలాభిషేకం, రుద్రాభిషేకం బిల్వార్చనపూజల్లో పాల్గొన్నారు. ఆలయ కమిటీ తరఫున అదనపు కలెక్టర్‌ను వేదమంత్రోచ్చారణ మధ్య సన్మానించారు.

## నేటి నుంచి లేబర్ అవగాహన సదస్సు

**నారాయణపేట, నవంబరు 24 ప్రభాతవార్త :** కమిషనర్ ఆఫ్ లేబర్, తెలంగాణ ఆదేశాల మేరకు భవన ఇతర నిర్మాణ కార్మికుల సంక్షేమ కొరకు జిల్లా ఆధారితంగా 10 రోజుల పాటు నిర్వహిస్తున్న దేవసంస్థ సేవస్ఫూర్తి కార్యక్రమం సోమవారం నుండి జిల్లా వ్యాప్తంగా ప్రారంభమైంది. 2025 సంవత్సరానికి దేవసంస్థ సేవస్ఫూర్తి కార్యక్రమం ద్వారా భవన, ఇతర నిర్మాణ కార్మికుల కోశానికి ఎక్కువ సమాచారం చేరే విధంగా, కార్మికులకు లభించే సంక్షేమ పథకాలపై అవగాహన కల్పించడమే లక్ష్యంగా చేపట్టడం జరిగినది. ఈ దేవసంస్థ సేవస్ఫూర్తి కార్యక్రమాన్ని అదనపు కలెక్టర్ గంగ్వార్ ప్రారంభించారు. కార్యక్రమంలో ఇడబ్ల్యూ ఉద్యోగులు, కార్మికులకు వెల్ఫేర్ కోఆర్డినేటర్లు, జిల్లా ఇడబ్ల్యూ అధికారులు, కార్మిక సంఘాల నాయకులు, జిల్లా యువజన సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు. సాయంకాలం అధికారులతో సమావేశం నిర్వహించి, కార్యక్రమాన్ని విజయవంతంగా సాగించాలని సూచించారు. కార్యక్రమాన్ని పిజె మహేష్ కుమార్, జిల్లా ఇడబ్ల్యూ శాఖ అధికారులుసమన్వయంతోవిజయవంతంగా నిర్వహిస్తున్నారు.

## గ్రామానికి ఏఈఓను నియమించాలని ఏడీఎకు రైతుల వినతి



వినతి పత్రం అందజేస్తున్న రైతులు

**కల్వకుర్తి, నవంబర్24 ప్రభాతవార్త:** తర్నికల్ గ్రామానికి ఏఈఓను నియమించాలని సోమవారం కల్వకుర్తి పట్టణంలోని వ్యవసాయ శాఖ ఏడీఏ కార్యాలయం ముందు తర్నికల్ గ్రామానికి చెందిన రైతులు ఆందోళన చేపట్టారు. నెల రోజులుగా తర్నికల్ గ్రామంలో వ్యవసాయ శాఖ ఏఈఓ లేక రైతులు ఇబ్బందులు పడుతున్నామని తెలుపుతూ, గ్రామానికి ఏఈఓను నియమించాలని కోరుతూ వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా పలువురు రైతులు మాటాడుతూ వ్యవసాయ శాఖ ఏఈఓ లేక రైతులు చాలా ఇబ్బందులు పడుతున్నామని, ప్రస్తుతంధాన్యం, తదితర పంటలు విక్రయించుకోవడానికి చాలా ఇబ్బందులు పడుతున్నామన్నారు. గత వారం క్రితం ఎఓ సురేష్‌కు మా సమస్యలపై వినతి పత్రం అందించామని, సమస్య పరిష్కారం కాలేదని వ్యవసాయ శాఖ ఏడిఏకు వివరించారు. వినతి పత్రం అందించిన వారిలో రైతులు సురేష్ గౌడ్, చందమల కృష్ణయ్య, ఎండిజహంగీర్, పబ్బ పరశురాములు, కొమ్మగోని చంద్రమోళి, బాలకృష్ణ, గొడుగు బాలస్వామి, తొంట మల్లేష్, శ్రీశైలం, మల్లేష్, పాండు, బేగిని శ్రీశైలం, గోపి, రవి, మల్లయ్య, రాములు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## సదర్ సయ్యాట సభ-2కు ఎస్పీ డాక్టర్ వినీత్‌కు ఆహ్వానం



సదర్ సయ్యాట సభ-2కు ఎస్పీ డా. వినీత్‌ని ఆహ్వానిస్తున్న కమిటీ సభ్యులు

**నారాయణ పేట, నవంబరు 24 ప్రభాతవార్త :** నారాయణ పేట జిల్లా కేంద్రంలో సదర్ సయ్యాట సభ-2 కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరుకావాలని కమిటీ కన్వీనర్ రఘువీర్ యాదవ్, సభ్యులు జిల్లాఎస్పీ డా. వినీత్‌ను ఆహ్వానించారు ఎస్పీని కలిసి, 27గురువారం రోజు సాయంత్రం పాత గంజిలో అఖిలభారత యాదవ మహాసభ జిల్లా శాఖ ఆధ్వర్యంలో నిర్వహించనున్న సదర్ సయ్యాట సభ-2 కు రావాలని కోరారు. ఆహ్వాన కమిటీలో అఖిల భారత యాదవ మహాసభ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, జిల్లా సహకోశాధికారిడబ్బాదత్తు యాదవ్, పట్టణ అధ్యక్షుడు చిన్నయ్య యాదవ్, యువజన విభాగం అధ్యక్షుడు మణివర్ధన్ యాదవ్, జిల్లా కార్యవర్గ సభ్యులు శాసనల బాలప్ప యాదవ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎస్పీ డా. వినీత్ తప్పకుండా కార్యక్రమానికి హాజరవుతానని హామీ ఇచ్చారు. అలాగే సభను శాంతియుతంగా, నియంత్రణలో నిర్వహించాలని సూచనలు అందించారు. కమిటీ సభ్యులు ప్రస్తావించిన ప్రజా సంబంధిత కొన్ని సమస్యలపై వెంటనే స్థానిక పోలీస్ అధికారులకు ఆదేశాలు జారీ చేసి పరిష్కారానికి ప్రయత్నించారు.


## కరాటే అకాడమీ ఆధ్వర్యంలో ఇంటర్నేషనల్ బెల్ట్ గ్రేడింగ్ ప్రోగ్రాం



రూ. 90 వేల చెక్కును అందజేస్తున్న భీష్మరాజ్ ఫౌండేషన్ ఛైర్మన్

**నారాయణ పేట, నవంబరు24 ప్రభాతవార్త:** మాస్టర్ కేశవ్ కరాటే అకాడమీ ఆధ్వర్యంలో ఇంటర్నేషనల్ కరాటే బెల్ట్ గ్రేడింగ్ అవార్డింగ్ ప్రోగ్రాం పేటలోని కృష్ణ గోకుల్ స్కూల్‌లో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి భీష్మరాజ్ ఫౌండేషన్ ఛైర్మన్ డా. కే. రాజ్‌కుమార్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై పిల్లలను ప్రోత్సహించారు. స్కూల్ కోచ్ అశోక్ విద్యార్థులకు ఇంటర్‌లాక్ మ్యాట్లు, ప్యాడ్లు, గ్లౌజులు వంటి స్పోర్ట్స్ ఎక్విప్‌మెంట్స్ అవసరమని తెలియజేశారు. ఆయన విజ్ఞప్తికి స్పందించిన డా. రాజ్‌కుమార్‌రెడ్డి రూ.90,000 వేల చెక్కును అందజేశారు. క్రీడలు, ముఖ్యంగా కరాటే కోసం ఎప్పుడైనా సహాయం అందిస్తానని ఆయన హామీ ఇచ్చారు. కరాటే ద్వారా పిల్లల్లో ఆత్మరక్షణ సామర్థ్యం, ఫిజికల్ ఫిట్నెస్, బ్రెయిన్ షార్ప్‌నెస్ పెరుగుతాయని చెప్పారు. అదేకాక శిస్తు, లీడర్షిప్ క్వాలిటీలు కూడా అభివృద్ధి చెందుతాయని తెలిపారు. పిల్లలను ఎల్లప్పుడూ క్రీడలతో మమేకం చేయాలని తల్లిదండ్రులు, ఉపాధ్యాయులకు పిలుపునిచ్చారు.

## ఆర్థిక సహాయం అందజేసిన మిత్ర మండలి



**ఉప్పునుంతల, నవంబరు 24 ప్రభాతవార్త :** మండల కేంద్రమైన ఉప్పునుంతల గ్రామానికి చెందిన పెద్దిరెడ్డి లింగారెడ్డి గత రెండు నెల క్రితం హార్వెస్టర్ ప్రమాదంలో గాయపడి ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. తమ మిత్రునికి జరిగిన ప్రమాదంపై స్పందించిన తోటి మిత్రులు 1999, 2000 సంవత్సరంలో పదవ తరగతి చదువుతున్న తోటిమిత్రులు లక్షరూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. ఆర్థిక సహాయం అందజేసిన వారిలో శేఖర్ గౌడ్, ఖాజా, అల్లాజీ, యాదయ్య, మూజీబ్, శేఖర్‌గౌడ్, లింగం గౌడ్ ఉన్నారు.

## బిజెపి రాష్ట్ర అధ్యక్షుడికి ఘన సన్మానం

**వెల్దండ, నవంబర్ 24 ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర బిజెపి పార్టీ రాష్ట్ర అధ్యక్షులురామచంద్రరావు అచ్చంపేట మాజీఎమ్మెల్యే గువ్వల బాలరాజుతో కలిసి అచ్చంపేట నియోజకవర్గంలోని అమ్రాబాద్‌కు బయలుదేరుతుండగా మార్గమధ్యలో మండల కేంద్రంలో బిజెపి మండల పార్టీ అధ్యక్షులు కుర్మిద్ద యాదగిరి ఆధ్వర్యంలో ఘన స్వాగతం పలికి శాలువాలతో సన్మానించారు. సన్మానించిన వారిలో మాజీ ఎంపీటీసీ జంగయ్యయాదవ్, రాజేందర్ రెడ్డి, శ్రీను, రామస్వామి, శ్రీనివాస్‌చారి, పాండురంగచారి, విష్ణుగౌడ్, అంబయ్య, శివ, యాదగిరితో పాటు తదితరులున్నారు.



## వరి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే



వరి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న అలంపూర్ ఎమ్మెల్యే విజయుడు

**అయిజ నవంబర్24, ప్రభాతవార్త;** మండల పరిధిలోని ఉప్పల గ్రామంలో సోమవారం అలంపూర్ ఎమ్మెల్యే విజయుడు మార్కెట్ యార్డ్ చైర్మన్ దొడ్డెప్పతో కలిసి వరి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఇందులో భాగంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రతి రైతు ఒడ్లను ప్రభుత్వం ఏర్పాటు చేసిన వరి కొనుగోలు కేంద్రాలలో విక్రయించుకోవాలని రైతులకు సూచించారు. అధికారులు రైతులు తెచ్చే వరి ధాన్యాన్ని ప్రతి ఒక్క గింజ కొనాలని అధికారులకు సూచించారు. అలాగే మార్కెట్ యార్డ్ చైర్మన్ దొడ్డప్ప మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రైతులను ఆదుకునేందుకై పెద్దపీట వేసిందని ఇందులో భాగంగానే వరి క్వింటాల్ కు అయిదు వందల రూపాయలు బోనస్ ఇస్తుందని ఈ అవకాశాన్ని ప్రతి రైతు వినియోగించుకోవాలని రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ రైతులు, ఐకెపి అధికారులు పాల్గొన్నారు.

## మహిళా అభ్యున్నతి సాధికారతే ప్రభుత్వ లక్ష్యం

(మొదటి పేజీ తరువాయి)

పథంలో ముందుకు సాగాలన్నదే తన సంకల్పమని తెలిపారు. ఉచిత బస్సు ప్రయాణం, విద్యుత్ ,సన్నబియ్యం,వడ్డీ లేని రుణాలు,నాణ్యమైన చీరలు మహిళలకు ప్రత్యక్ష లాభం చేకూరే అవకాశం ఉందని అన్నారు. నవాబుపేట మండలంలోని 947 మహిళా సంఘాలు, 40 గ్రామ సంఘాలు 930 మహిళా సభ్యురాలు లబ్ధి చేకూరేలా మహిళా సంక్షేమ పథకాలు ఉన్నాయని, మండలంలో మహిళా సంఘాలకు ఒక భవన నిర్మాణం కోసం వెంటనే 15 నుండి 20 లక్షల వరకు నిధులు మంజూరు చేస్తానని అన్నారు. అలాగే వడ్డీ లేని రుణాలు కూడా ప్రభుత్వం మంజూరు చేసిందని, మిగిలిన సంఘాలకు కూడా త్వరలోనే వడ్డి లేని రుణాలను వారి ఖాతాలో జమ చేయనుందని అన్నారు. జడ్చర్ల నియోజక వర్గాన్ని అన్ని విధాలుగాఅభివృద్ధి చేయడంతో పాటుమహిళా సంఘాలను బలోపేతం చేయడంవారిఅభివృద్ధికి పలు సంక్షేమ కార్యక్రమాలు పథకాలు అమలు పరుస్తున్నామనిఈ సందర్భంగాఆయన తెలియజేశారు. కార్యక్రమంలో మండల అధికారులతో పాటు మండలకాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, మహిళా సంఘాలసభ్యులు అధికసంఖ్యలో పాల్గొన్నారు.

## చీరలు వారి ఆత్మ గౌరవానికి ప్రతీకగా నిలుస్తుంది

(మొదటి పేజీ తరువాయి)

స్వయం సహాయక బృందాల సభ్యులకు ఎమ్మెల్యే ఆధ్వర్యంలో చీరలు పంపిణీ చేశారు. శాసన సభ్యులు తూడి మేఘారెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో కొలువుదీరిన ప్రజా ప్రభుత్వం మహిళా సంక్షేమానికి మొదటి ప్రాధాన్యం ఇస్తోందని అన్నారు. ప్రజా ప్రభుత్వం కొలువుదీరిన డిసెంబర్ 9న మొదటి సంతకం మహిళలకు ఆర్టీసీలో ఉచిత బస్సు ఫైల్ మీద చేయడం జరిగిందన్నారు. ఇందిరా మహిళా శక్తి పథకంలో భాగంగా మహిళలకు రాష్ట్ర ప్రభుత్వం పంపిణీ చేస్తున్న చీరలు వారి ఆత్మ గౌరవానికి ప్రతీకగా నిలుస్తున్నాయని చెప్పారు. సిరిసిల్ల నేత కార్మికుల ద్వారా నేసిన చీరలను మహిళలకు పంపిణీ చేస్తుందని చెప్పారు. 18 సంవత్సరాల వయస్సు దాటిన ప్రతి మహిళా సంఘం సభ్యులకుఉచితంగా ఒక చీర ఇవ్వనున్నట్లు చెప్పారు. మహిళకు ఇస్తున్న చీరలు చాలా నాణ్యమైనవని, రాష్ట్ర ప్రభుత్వం మహిళల అభ్యున్నతికి అనేక కార్యక్రమాలు అమలు చేస్తున్నట్లు తెలిపారు. ఈ చీరలను ప్రతి జిల్లా నుంచి మహిళా సమాఖ్య అధ్యక్షులు హైదరాబాదుకు వెళ్లి ఎంపిక చేయడం జరిగిందని చెప్పారు. ఈ చీరలను రూపొందించడం కోసం 10,000 మంది నేతన్నలు శ్రమించారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో డిఆర్డిఓ ఉమాదేవి, అదనపు డిఆర్‌డిఓ సుజాత, డిప్యూటీ కలెక్టర్ రంజిత్ రెడ్డి, మండల నాయకులు సత్య శిలా రెడ్డి, మహిళా సమాఖ్య అధ్యక్షురాలు స్వరూప, ఖిల్లగణపురం మండల నాయకులు సాయిచరణ్‌రెడ్డి, క్యామ వెంకటయ్య, వెంకట్రావు, ఆగారంప్రకాష్, మురళీధర్‌రెడ్డి, శ్యాంసుందర్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, మండలాధికారులు, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## డూప్లికేట్ కాంగ్రెస్ నాయకుల చేతిలో కవిత కీలు బొమ్మ...!!

(మొదటి పేజీ తరువాయి)

పరచాలని సవాల్ విసి రారు. పెబ్బేరు సంత గురించి ఒక డూప్లికేట్ కాంగ్రెస్ నాయకులు ఎన్నికలలో లబ్దిపొందడానికి ప్రచారం చేస్తేదాన్ని మీరు చెప్పడం మీఅవగాహన రాహిత్యానికి నిదర్శనం. తహసిల్దార్ కార్యాలయం తగలబెట్టారు అని అంటే అది మూర్ఖత్వం ప్రభుత్వం మీ చేతులలో ఉంది విచారణ చేసుకొని చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కవిత వల్ల బిఆర్ఎస్ పార్టీ ప్రతిష్ఠ కోల్పోయిందని, లిక్కర్ వ్యాపారంచేసి 20లక్షల గడియారం,బంగారం, విదేశీ పర్యటనలు,గండిపేట ఫామ్ హౌస్‌లు అవినీతితో సంపాదించింది నీవు కాదా అని మండిపడ్డారు. నీ వల్ల కెసిఆర్ మానసిక క్షోభ అనుభవిస్తున్నారని ఇకనైనా ప్రజల పక్షాన ప్రభుత్వంతో కోట్లాడాలని నిరంజన్ రెడ్డి అన్నారు. సమావేశంలో మాజీ ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

## గ్రామాల అభివృద్ధే దేశాభివృద్ధి

(మొదటి పేజీ తరువాయి)

అందజేశారు. ఈ సందర్భంగా ఎంపీ, ఎమ్మెల్యేలు మాట్లాడుతూ బాబా సాహెబ్ అంబేద్కర్ రాజ్యాంగాన్ని రచించి దేశానికి అందించారని, రాజ్యాంగంలోని ఫలాలనుప్రతి ఒక్కరు పొందాలని ఆయన ఆశయ సాధన కోసం మనమందరం కృషి చేయాలని, దేశానికి పల్లెలే పట్టుకొమ్మలని ఆ దిశగా మౌలిక వసతులు సమకూర్చకంతో పాటు అన్ని రంగాలలో అభివృద్ధి చేసేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం చిత్తశుద్ధితో పని చేస్తుందని, ఇప్పటికే గ్రామాలకు బీటీ రోడ్లు మంజూరు చేయడం జరిగిందని పనులు జరుగుతున్నాయని మిగిలిపోయిన గ్రామాలకు కూడా బీటీ రోడ్లు మంజూరు చేసి ప్రజల ప్రయాణాన్ని మెరుగుపరుస్తామన్నారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులనుభారి మెజార్టీతో గెలిపించాలని, నియోజకవర్గ అభివృద్ధి తమ ధ్యేయమన్నారు. ఈ కార్యక్రమంలో వెల్దండ గ్రామం మాజీ సర్పంచ్ యెన్నం భూపతిరెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ ఉమా సంజీవ్ యాదవ్, మండల పార్టీ అధ్యక్షులు మోతిలాల్ నాయక్, కిసాన్ సెల్ అధ్యక్షులు పర్వత్‌రెడ్డి, సింగిల్ విండో డైరెక్టర్ మట్ట వెంకటయ్య గౌడ్,ఏపీఎం శ్రీదేవి,నాయకులు శంకరయ్య, శేఖర్‌రెడ్డి, రషీద్, అలీ, శ్రీను ముదిరాజ్, పుల్లయ్య, శ్రీనివాస్ యాదవ్, రమేష్, పురుషోత్తం చారి, భరత్ గౌడ్‌తో పాటు తదితరులు ఉన్నారు.

## సర్పంచ్ ఎన్నికల్లో పాత పద్ధతిలోనే రిజర్వేషన్లు కల్పించాలి

◆ మండల అఖిలపక్ష నాయకులు

**కృష్ణ, నవంబరు 24 ప్రభాతవార్త :** కృష్ణ మండలంలో మొత్తం గ్రామ పంచాయతీలు 13 ఉన్నాయి. గత 2019 సంవత్సరంలో స్థానిక సంస్థల సర్పంచ్ ఎన్నికల్లో కుల పద్ధతిన జనరల్ సీట్లు 6, బీసీ కులమునకు 5, ఎస్సీ కులమునకు 2 గా గ్రామపంచాయతీలకు రిజర్వేషన్లు కల్పిస్తూ సీట్లను కేటాయించారు. కానీ ప్రస్తుత స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో కృష్ణ మండలంలో ఎస్సీలకు ఒక సీటు మాత్రమే కేటాయించారని, కావున గతంలో మాదిరిగానే ఎస్సీలకు రెండు సీట్లు కేటాయించాలని మండల ఎస్సీ అఖిలపక్ష నాయకులు జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ ను లేఖ ద్వారా కోరారు. అభ్యంతరాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని ఆమెను కోరారు. అనంతరం ఎస్సీ నాయకులు పల్లె సురేష్ మాట్లాడుతూ కృష్ణ మండలంలో బీసీల తర్వాత మెజారిటీగా ఉన్న కులం ఎస్సీలని కాబట్టి కుల ప్రాదిపతికన ఎస్సీలకు రావాల్సిన ఇంకో సీటును కృష్ణ మండలానికి కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు. అధికారులు ఎస్సీ కులానికి నష్టం కలిగించేలా వారు తీసుకున్న నిర్ణయం పట్ల ఆయన అభ్యంతరం వ్యక్తం చేశారు. గతంలోలాగే రెండు సీట్లను కేటాయించకపోతే మండల ఎస్సీ నాయకులు ప్రజలు పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని ఆయన అధికారులను హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పల్లె సురేష్, మాజీ ఎంపీటీసీ లక్ష్మణ్, మాజీ ఉపసర్పంచ్ హుస్సేనప్ప, కర్కు బసవరాజ్, ఎమ్మార్పీఎస్ తేజ, జె.చందు, గురుజాల హనుమంతు, స్థానిక ఎస్సీ ప్రజలు పాల్గొన్నారు.


## నేడు వడ్డీ లేని రుణాలు పంపిణీ


### డి.ఆర్.డి.ఓ నర్సింహులు


**మహబూబ్‌నగర్ బ్యూరో, నవంబర్ 24,ప్రభాతవార్త:** జిల్లాలో మంగళవారం మహబూబ్ నగర్,జడ్చర్ల,దేవరకద్ర నియోజకవర్గం కేంద్రాల్లో జిల్లాలోని 9155 మహిళా స్వయం సహాయక సంఘాలకు 10.49 కోట్ల రూ.ల వడ్డీ లేని రుణాలు పంపిణీ చేయనున్నట్లు డి.ఆర్.డి.ఓ నర్సింహులు తెలిపారు. మహబూబ్ నగర్ నియోజక వర్గం కు సంబంధించి జిల్లా కలెక్టర్ కార్యాలయం సమావేశ మందిరం లో మధ్యాహ్నం 12.30 గంటలకు, జడ్చర్ల నియోజక వర్గంలో లీలితి క్యాంపు కార్యాలయ ఆవరణలో ఉదయం 10.30 గంటలకు, దేవరకద్ర నియోజక వర్గంలో దేవరకద్ర పట్టణంలో శ్రీనివాస్ పంక్షన్ హాల్ (కోయిల్ సాగర్: రోడ్) లో ఉదయం 10.30 గంటలకు ఆయా నియోజకవర్గ శాసన సభ్యులు స్వయం సహాయక సంఘ సభ్యులకు / గ్రామ సంఘం పదాధికారులు/ మండల మహిళా సమాఖ్య పదాధికారులకు చెక్కును పంపిణీ చేయనున్నట్లు ఆయన ఈ ప్రకటనలో తెలిపారు.

# రాష్ట్రంలో కాంగ్రెస్ దివాలా

◆ మహబూబ్‌నగర్ ఎంపీ డీకే అరుణ
◆ ఎంపీ నిధులతో 32 గ్రామాల్లో ఎల్ఈడీ వెలుగులు
◆ అరుణమ్మకు కృతజ్ఞతలు చెబుతున్న ప్రజలు







**మహబూబ్‌నగర్ బ్యూరో, నవంబర్ 24, ప్రభాతవార్త:** మహబూబ్ నగర్ పార్లమెంట్ పరిధిలో ఒక చారిత్రాత్మక కార్యక్రమానికి అడుగులు పడ్డాయి. ఒకేసారి వర్చువల్ విధానంలో పార్లమెంట్ పరిధి లోని మొత్తం 32 గ్రామాల్లో ఎల్ ఈడీ హైమ్యాక్స్ లైట్స్ ప్రారం భోత్సవానికి శ్రీకారం చుట్టారు. సోమవారం మహబూబ్ నగర్ లోని ఎంపీ క్యాంపు కార్యాలయంనుంచి బృహత్తర కార్యక్రమాన్ని నిర్వ హించారు. దీంతో గ్రామాల్లో వెలుగులు ప్రజల్లో హర్షాతిరేకలు వ్యక్తం చేస్తున్నారు. పార్లమెంట్ పరిధిలోని దేవరకద్ర, మక్తల్, షాద్ నగర్, మహబూబ్ నగర్ అసెంబ్లీల పరిధిలోని 32 గ్రామాల్లో ఒక్కో గ్రామానికిరూ.2.50లక్షల చొప్పున ఎంపీ నిధుల కేటాయింపు చేశారు. ఆ నిధులతో 32 గ్రామాల్లో ఎంపీ డీకే అరుణ ఎల్.ఈ.డీ హైమ్యాక్స్ లైట్స్ ఏర్పాటు చేయించారు. పార్టీ కార్యకర్తలు ప్రజల ఆనందోత్సాహాల నడుమ పండుగలా ప్రారంభోత్సవం జరిగింది. పార్లమెంట్ పరిధిలోని మొత్తం32 గ్రామాల్లోని ఆయా పార్టీల నాయ కులు, ప్రజల చేత ప్రారంభజేశారు. చీకట్లు నిండిన తమ తమ గ్రామాల్లో ఎల్ ఈడీ హైమ్యాక్స్ లైట్స్ ఏర్పాటు చేసి వెలుగు నింపిన ఎంపీ డీకే.అరుణమ్మకు ప్రత్యేక కృతజ్ఞతలు చెప్పారు. ఈసందర్భంగా ఎంపీ మాట్లాడుతూ ప్రజలు, బీజేపీ నాయకులు, కార్యకర్తలు అభివృద్దే తన నినాదం అని స్పష్టం చేశారు. తన ప్రయా ణం ఆగదని, ప్రజల ఆకాంక్షలు నెరవేర్చడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నామని తెలిపారు. నియోజకవర్గంలో ఏ సమస్య తన దృష్టికి వచ్చినా పరిష్కరించేలా కృషి చేస్తున్నామని పునరుద్ఘాటించారు. తనపై నమ్మకంతో గెలిపించిన ప్రజల సంక్షేమమే లక్ష్యం అని అన్నారు.



మాట్లాడుతున్న ఎంపీ డీకే అరుణ

**కాంగ్రెస్ దివాలా..:** రాష్ట్రంలో సర్కారు దివాలా తీసిందని ఎంపీ ఫైర్ అయ్యారు. హామీలు మర్చిపోయిన కాంగ్రెస్ సర్కారు దివాలా తీసిందని, సర్పంచ్ ఎన్నికల కోసం 300ముతక చీరలతో తాయిలాలు అందిస్తోందని చెప్పారు. హామీలలో కాంగ్రెస్ ఏ ఒక్కటి కూడా నెరవేర్చలేకపోయిందన్నారు. కాంగ్రెస్ రాష్ట్రంలో ఒక ఫెల్యూర్ గవర్నమెంట్ నడుస్తోందన్నారు.



విద్యార్థులకు బహుమతులు అందజేస్తున్న ఎంపీ డీకే అరుణ

**విజేతలకు బహుమతుల ప్రదానం:** సర్దార్ వల్ల భాయ్ పటేల్ 150వజయంతి వేడుకల్లో భాగంగా పలు పాఠశాలల్లో మహబూబ్ నగర్ సౌత్ మండల అధ్యక్షులు కరుణాకర్ రెడ్డి ఆధ్వర్యంలో దేశ సమైక్యతలో పటేల్ పాత్ర అనే అంశంపై వ్యాసరచన పోటీలు విజేతలుగా నిలిచిన పలువురు విద్యార్థులకు సోమవారం ఎంపీ క్యాంపు కార్యాలయంలో బహుమతుల ప్రధానోత్సవం చేశారు. ఈ సందర్భంగా ప్రతిభ కనబర్చిన పలువురు 14 మంది విద్యార్థినీ విద్యార్థులకు ఎంపీ డీకే అరుణ మెమొంటోలు అందజేశారు. విద్యార్థులు మరింత రాణించి భవిష్యత్తులో ఉన్నతంగా ఎదగాలని అభినందించారు.

## ఒక్క ఎకరాకు నీళ్లు ఇవ్వని నీవు..

# నీళ్ల నిరంజన్ రెడ్డివా..!

(మొదటి పేజీ తరువాయి)

శంకర సముద్రం ప్రాజెక్టును పూర్తి చేసి మరో 40 వేల ఎకరాలకు నీళ్ల అందించవచ్చని అదే ప్రాంతానికి చెందిన నాయకుడు రావుల చంద్రశేఖర్ రెడ్డి అవినీతి మరక లేనివారు ఆయన కేసీఆర్ కు విషయాన్ని తెలియజేసి ప్రజలకు న్యాయం చేయాల్సి ఉండే. ఇప్పటికైనా ఈ అంశంపై ప్రజల తరఫున ముందుండి పోరాడాలని ఆమె కోరారు. ఆదివారం నాడు మాత శిశు సంరక్షణ కేంద్రంలో ఆసుపత్రి సిబ్బంది డాక్టర్లు కెపాసిటీ మించి పని చేస్తున్నారని వెంటనే తగిన సిబ్బందిని ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ఆసుపత్రి కార్మికులకు మూడు నెలల నుండి జీతాలు లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ప్రభుత్వం వెంటనే కార్మికులను పర్మినెంట్ చేసి వారిని ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం వనపర్తి జిల్లాలో నాలుగున్నర లక్షల టన్నుల ధాన్యం పండుతుందని అంచనా వేశారు. కానీ మూడున్నర లక్షల వరి ధాన్యం



పాలిటెక్నిక్ కళాశాల విద్యార్థులతో మాట్లాడుతున్న కవిత



ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలను సందర్శిస్తున్న కవిత

కొనుగోలు లక్ష్యంగా పెట్టుకున్నారు. అందుకోసం 1000కి పైగా కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలి కానీ కేవలం జిల్లాలో 330వరి కొనుగోలు కేంద్రాలు మాత్రమే ఏర్పాటు చేశారని టార్గెట్ 10 కూడా కొనుగోలు చేయలేదని తెలిపారు. రైతులకు బోనస్ ఎగ్గొట్టేందుకే కొనుగోలు ఆలస్యం చేస్తున్నారని అన్నారు. అదే విధంగా జర్నలిస్టులకు ఇచ్చిన ప్లాట్లను కూడా రద్దు చేసారని నిజామాబాద్‌లో కూడా ఇదే విధంగా ప్రభుత్వం ప్లాట్ల రద్దు చేసిందని తెలిపారు. జర్నలిస్టులతో పెట్టుకున్న వారు బాగుపడినట్లు చరిత్రలో లేదని ఆమె గుర్తు చేశారు. పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టును త్వరగా పూర్తి చేసి రైతులకు సాగునీరు అందించాలని ఆమె ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తెలంగాణ మహిళలకు ఇచ్చే చీరలకు ఇందిరమ్మ పేరు పెట్టడం ఏంటని ఆమె ప్రశ్నించారు. ఇందిరమ్మ పేరును ప్రసన్నంచేసుకోవడం కోసం చీరలను ఇందిరమ్మ జయంతి నుండి సోనియమ్మ పుట్టినరోజు వరకు కొనసాగిస్తారని అన్నారు.

## మహిళలు స్వాభిమానంతో ఎదగడమే లక్ష్యం

◆ మహిళా సంఘాల బలోపేతానికి చర్యలు
◆ జడ్చర్ల ఎమ్మెల్యే జనుంపల్లి అనిరుధ్‌రెడ్డి

**జడ్చర్ల, మిడ్జిల్,నవంబర్ 24, ప్రభాతవార్త:** మహిళలు స్వాభిమానంతో, స్వయం సమృద్ధితో జీవితాన్ని ముందుకు తీసుకెళ్లేందుకు ప్రభుత్వం అండగా నిలుస్తుందని ఎమ్మెల్యే జనుంపల్లి అనిరుధ్‌రెడ్డి అన్నారు. మిడ్జిల్ మండలంలోని ఎంపీడీవో కార్యాలయంలో ఇందిరా మహిళా శక్తి సంబరాల సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం స్వయం సహాయక సంఘాల మహిళలకు యూనిఫామ్ చీరల పంపిణీ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జడ్చర్ల శాసనసభ్యులు జనంపల్లి అనిరుధ్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై, మహిళలకు ఇందిరమ్మ యూనిఫామ్ చీరలను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ స్వయం సహాయక సంఘాల బలోపేతానికి, మహిళల ఆర్థిక స్వావలంబనకు రాష్ట్ర ప్రభుత్వం తీసుకుంటున్న సంక్షేమ చర్యల్లో చీరల పంపిణీ కూడాఒక ముఖ్య భాగమని పేర్కొన్నారు. మిడ్జిల్‌లో స్వయం సహాయక సంఘాల మహిళలకు ఇందిరమ్మ యూనిఫామ్ చీరల పంపిణీ చేసిన అనంతరం, బ్యాంక్ లింకేజీ ద్వారా మంజూరైన రూ.2 కోట్ల చెక్కును మహిళలకు అందజేశారు. కార్యక్రమంలో తిలీది మార్కెట్ చైర్ పర్సన్ తంగేళ్ల జ్యోతి అల్వాల్ రెడ్డి గారు,కాంగ్రెస్ నాయకులు, అధికారులు, మహిళా సంఘాల ప్రతినిధులు మరియు పెద్ద సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.



మహిళలకు చెక్కు అందజేస్తున్న ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డి

## ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి

- మహబూబ్‌నగర్ ఎస్పీ జనకీ ధరావత్
- ఎస్పీ ప్రజావాణికి 19 ఫిర్యాదులు

**మహబూబ్‌నగర్ బ్యూరో, నవంబర్24,ప్రభాతవార్త:** ప్రజా సమస్యల పరిష్కారానికి పోలీస్ యంత్రాంగం కృషి చేస్తుందని మహబూబ్‌నగర్ ఎస్పీ జానకీ ధరావత్ అన్నారు. మహబూబ్నగర్ జిల్లా పోలీసు కార్యాలయంలో సోమవారం నిర్వహించిన గ్రీవెన్స్ డే కార్యక్రమంలో జిల్లా ఎస్పీ డి.జానకి మొత్తం 19 మంది అర్జీదారుల వినతులను స్వయంగా స్వీకరించి పరిశీలించారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ఫిర్యాదుదారులతో నేరుగా మాట్లాడి వారి సమస్యల వివరాలను తెలుసుకున్నారు. ప్రతి ఫిర్యాదుపైనా వెంటనే స్పందించిన ఎస్పీ గారు సంబంధిత స్టేషన్ అధికారులతో ఫోన్ ద్వారా మాట్లాడి తక్షణ చర్యలు తీసుకోవాలని, బాధితులకు న్యాయం ఆలస్యం కాకుండా చూడాలనిస్పష్టమైన ఆదేశాలు ఇచ్చారు. ఎస్పీ మాట్లాడుతూ ప్రజలకు పోలీస్ శాఖ మరింత చేరువ కావడం, వారి సమస్యలకు సమయానుకూల పరిష్కారం లభించడం మా ప్రధాన లక్ష్యం అని అన్నారు. పోలీస్ స్టేషన్లకు వచ్చే ప్రతి ఫిర్యాదు మర్యాదపూర్వకంగా స్వీకరించి, క్షేత్రస్థాయిలో పరిశీలించి, వేగంగా స్పందించడం జరుగుతోంది" అని తెలిపారు. ప్రజా భద్రత, ప్రజా న్యాయం కోసం మహబూబ్నగర్ జిల్లా పోలీసులు ఎల్లప్పుడూ కృషి చేస్తారని పేర్కొన్నారు.



వినతులు స్వీకరిస్తున్న ఎస్పీ జానకీ

## ఏరిస్ కంపెనీ ఆధ్వర్యంలో రైతు అవగాహన సదస్సు

**నర్వ, నవంబరు 24 ప్రభాతవార్త:** ఏరిస్ కంపెనీ వారి 56వ వార్షికోత్సవం సందర్భంగా సోమవారం సాయంత్రం నర్వ మండలం లోని రాయికోడ్ గ్రామంలో నిఖిత్ టేడర్స్ దగ్గర రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఇందులో పంటల సాగుకు సంబంధించిన సూచనలు సలహాలు ఇచ్చారు. పంట పొలాల్లో వచ్చే రోగాలకు వాడాల్సిన మందులు,పురుగు మందులు పిచికారీ చేసే సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి రైతులకు వివరించారు. ఈ సందర్భంగా కంపెనీ ప్రతినిధులు మాట్లాడుతూ కంపెనీ ఉత్పత్తులు, వాడే విధానం,వాటి పనితీరును గురించి వివరించారు. అనంతరం రైతుల పేర్లను నమోదు చేసుకుని వారి పేర్లను లక్కీ డిప్ వేశారు. అందులో గెలుపొందిన యువ రైతు మల్లన్ కోటి శంకర్ కు "శౌర్య ప్రో"కంపెనీ బ్యాటరీ స్ప్రేయర్‌ను బహుమతిగా అందించారు. ఈ కార్యక్రమం లో ఏరిస్ కంపెనీ ప్రతినిధులు పవన్ యాదవ్, నరేష్ రెడ్డి, శివతేజ, నిఖిల్ ట్రేడర్స్ యజమాని కె.రాజశేఖర్, గ్రామ రైతులు నారాయణరెడ్డి, గొల్ల రవి, పింజర మౌలాలి, ఉప్పరి నరేష్, పింజరి కాసిం, దావలి హనుమంతు, ఎర్ర నారాయణ, కావలి అంజి, లంకాల జయన్న, పేరూరు చంద్రప్ప, గడ్డమీది బాలప్ప, నర్సింలు, రామాంజనేయులు గౌడ్, రాజారాం, పుల్లరి రాజు తదిరులు ఉన్నారు.



రైతులకు అవగాహన కల్పిస్తున్న అధికారులు

## ప్రజావాణి ఫిర్యాదులు సత్వరం పరిష్కరించాలి

◆ మహబూబ్‌నగర్ జిల్లా కలెక్టర్ విజయేంద్ర బోయి
◆ ప్రజావాణికి 112 ఫిర్యాదులు



వినతులు స్వీకరిస్తున్న కలెక్టర్

**మహబూబ్‌నగర్, నవంబర్ 24,ప్రభాతవార్త:** ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి అందిన ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి అధికారులను ఆదేశించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ మీటింగ్ హాల్‌లో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 112 ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను జిల్లా కలెక్టర్ విజయేందిర బోంతో పాటు రెవెన్యూ అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్‌లకు విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు. కాగా, అర్జీలను పెండింగ్‌లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన చేస్తూ పరిష్కరించాలని ఆదేశించారు. పంచాయతీ ఎన్నికల నిర్వహణకు సన్నద్ధంగా ఉండాలని జిల్లా కలెక్టర్ అధికారులను అప్రమత్తం చేశారు. రెవెన్యూ అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్ మాట్లాడుతూ ప్రజావాణి కార్యక్రమంలో వచ్చిన ఫిర్యాదులు మూడు నెలలకు పైబడి పెండింగ్ ఉన్న వాటిని రేపటి లోగా పరిష్కరించాలని ఆదేశించారు. సి.ఎం.ప్రజావాణి ఫిర్యాదులు పెండింగ్ లో నున్న వాటిని పరిష్కరించాలని ఆదేశించారు. పెండింగ్ ప్రజావాణి ఫిర్యాదులు పరిష్కారంలో నిరక్ష్యం వహిస్తే తగుచర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు. ఈ సమావేశంలో జడ్.పి.సి.ఈ.ఓ వెంకట రెడ్డి,ఆర్.డి.ఓనవీన్,నగర పాలక సంస్థ కమిషనర్ ప్రవీణ్ కుమార్‌రెడ్డి,వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## రైతులకు ఇబ్బందులు రానీయొద్దు

- అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్ ఆదేశం



మాట్లాడుతున్న మధుసూదన్‌నాయక్

**మహబూబ్‌నగర్ బ్యూరో, నవంబర్ 24,ప్రభాతవార్త:** రైతులకు ఇబ్బంది కలుగకుండా వరి కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు, సివిల్ సప్లై అధికారులు రైస్ మిల్లుల యాజమాన్యం వ్యవహరించాలని అదనపు కలెక్టర్ రెవెన్యూ మధుసూదన్ నాయక్ అన్నారు. సోమవారం కలెక్టరేట్‌లోని జిల్లా పౌర సరఫరాల అధికారి శ్రీనివాస్, జిల్లా మేనేజర్ పౌర సరఫరాల అధికారి రవి నాయక్ డీసీవో,డిఆర్‌డివో సూపరింటెండెంట్‌లు మూర్తి, రాజశేఖర్ ఎన్ఫోర్స్మెంట్ డిప్యూటీ తహసీల్దార్‌లకు తన ఛాంబర్ లో సమావేశం నిర్వహించారు. జిల్లాలో మొత్తం190 వరి కొనుగోలు కేంద్రాలకుగాను ఇప్పటికి 140 వరి కొనుగోలు కేంద్రాలకు ధాన్యం చేరుకోవడం జరిగిందన్నారు. ఇప్పటికి 3902 రైతుల వద్ద ధాన్యం కొనుగోలు చేశారు. మొత్తం రూ.18.80 కోట్ల రైతుల అకౌంట్స్‌లో జమచేసినట్లు చెప్పారు. ప్రతి రోజు సాయంత్రం పై అధికారులు ప్రతి కొనుగోలు కేంద్రం నుంచి ఎంత ధాన్యం రైస్‌మిల్లులకు చేరుతుంది వివరాలు ఇవ్వాలని ఆదేశించారు. కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు రైతులు తెచ్చే ధాన్యం పరిశీలన చేసివారి బ్యాంకు అకౌంట్ వివరాలు టాబ్‌లో తప్పులు లేకుండ నమోదు చేయాలని,రైస్ మిల్లుల యాజమాన్యం మిల్లులకు తెచ్చే దొడ్డు వడ్లను కూడా తీసుకోవాలని రైస్ మిల్లు లను పరిశీలన చేయాలని పౌర సరఫరాల అధికారి శ్రీనివాస్, జిల్లా మేనేజర్ పౌర సరఫరాల అధికారి రవి నాయక్ మరియు డీసీవో, డిఆర్‌డివో సిబ్బంది, ఎన్ఫోర్స్మెంట్ డిప్యూటీ తహసీల్దార్ లకు ఆదేశాలు ఇచ్చారు.

## ఆడ బిడ్డ పెండ్లికి భరోసా

◆ జడ్చర్ల ఎమ్మెల్యే జనుంపల్లి అనిరుధ్‌రెడ్డి

**జడ్చర్ల, నవంబర్ 24,ప్రభాతవార్త** జడ్చర్ల మండలంలోని మహిళా సమైక్య కార్యాలయంలో జరిగిన ఇందిరా మహిళా శక్తి సంబరాలు విజయవంతంగా నిర్వహించబడ్డాయి. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం స్వయం సహాయక సంఘాల మహిళలకు అందజేస్తున్న యూనిఫామ్ చీరల పంపిణీ కార్యక్రమానికి జడ్చర్ల శాసనసభ్యులు జనంపల్లి అనిరుధ్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై మహిళలకు చీరలను అందజేశారు. తరువాత మండలంలోని లబ్ధిదారుల కుటుంబాలకు 112 కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను పంపిణీ చేశారు. పేద కుటుంబాలఆడపిల్లల వివాహానికి ఆర్థిక భరోసా కల్పించడమే ఈ పథకాల ఉద్దేశ్యమని ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డి పేర్కొన్నారు. మహిళా సంఘాల అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని ఎమ్మెల్యే స్పష్టం చేశారు.